మీనా గ్లూకోజ్ బిస్కట్లు
Mfrs: SRI MEENA BISCUIT MFG CO., BHIMAVARAM (A.P.)

ANDHRA PATRIKA
Regd H/VJ NO 49
ఉదయం
+ + +

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ బుధవారం 1-3-89 సంపుటం: 75 సంచిక: 330 పుటలు: 8 వెల: రు. 1.10 పైసలు

For Distinctive craftsmanship in gold jewellery.. Rely on Bapalal
A renowned name for over 70 years
బాపాలాల్ & కంపెనీ జ్వెలర్స్
24, కోథారి రోడ్, మద్రాస్ - 600 086
ఫోన్: 473030
తంతి: 'BAPALALCO'

322036

నిత్యావసరాలు బడ్జెట్‌లో నిత్యోపయోగాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: 1989-90 కేంద్ర బడ్జెట్ మొత్తం 8240 కోట్ల రూపాయలకు కోటు మారిందాడు.

సిమెంటు పరిశ్రమపై అన్ని రకాల ధరల కంట్రోళ్లను, పంపిణీ కంట్రోళ్ళను 89 మార్చి 1 నుండి పూర్తి కొత్త గ్రామీణ ఉపాధి కార్యక్రమం ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఎంపిక చేసిన వెనుకబడిన 120 జిల్లాలకు ఈ పథకం క్రింద అదనంగా నిధులు కేటాయిస్తారు.

వచ్చేఏడాదిలో రక్షణరంగానికి 13వేల కోట్ల రూపాయలు కేటాయించారు.

గృహోపయోగ వాడకపు పరికరాలు పేరిట కొత్తపరికరాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఎగుమతి ప్రోత్సాహక నిధి కింద 6841 కోట్ల నుండి 7474 కోట్ల రూపాయలకు పెంచారు.

వచ్చే ఏడాది ఆహారం, ఫెర్టిలైజర్ సబ్సిడీలు తగ్గుతాయని అంచనా.

9వ ఆర్థిక కమీషన్ సిఫార్సుల మేరకు రాష్ట్రాలకు బదిలీ చేసే గ్రాంట్లు 5173 కోట్ల రూపాయలకు పెరిగాయి.

ఈ ఏడాది చివరివరకు మొత్తం ఎగుమతి ప్రోత్సాహక నిధి కింద 7474 కోట్ల రూపాయలు వస్తాయని అంచనా.

వస్త్రమాన సంవత్సరంలో 14150 కోట్ల రూపాయలు వస్తాయని అంచనా.

వస్త్రమాన సంవత్సరంలో కంటే 612 కోట్ల రూపాయలు హెచ్చుగా వుంటాయని అంచనా.

యూరియా సబ్సిడీ పెంపు వ్యవహారాన్ని చూసేందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఫైనాన్స్ కంట్రోలర్ అండ్ అకౌంట్స్ కార్యాలయాన్ని కొత్తగా ఏర్పాటుచేస్తారు.

స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ నెలకు రు. 750 కి పెంచారు.

వాణిజ్య బ్యాంకుల్లో వ్యవసాయ రంగానికి 17 నుండి 18 శాతానికి పెంచారు.

గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు ఇచ్చే రుణాలపై వడ్డీని 15 నుండి 14 శాతానికి తగ్గించారు.

కొత్తగా ఏర్పడిన నేషనల్ హౌసింగ్ బ్యాంకు రుణాలపై వడ్డీరేటును 15 నుండి 14 శాతానికి తగ్గించారు.

ఎగుమతి దారులకు ఇచ్చే రుణాలపై వడ్డీరేటును 12 శాతం నుండి 11 శాతానికి తగ్గించారు.

కొత్తగా ఏర్పడిన సేవింగ్ సర్టిఫికెట్స్ సిరీస్-8 పథకాన్ని ప్రవేశపెడుతున్నారు. దీనిపై 12 శాతం వడ్డీ వుంటుంది అంటే గాక పన్నురాయితీ కూడా వుంటుంది. ప్రస్తుతం అమలులోవున్న జాతీయ సేవింగ్ సర్టిఫికేట్స్ 6,7 సిరీసులు ఆగిపోతాయి.

రు 15000 - రు 20000 మధ్య పంటదుంపలపై వడ్డీరేటును ప్రస్తుతం గరిష్ఠంగా వున్నటువంటి 14 శాతం నుండి 12 శాతానికి తగ్గించారు.

సిమెంట్, అల్యూమినియం కంట్రోల్ రద్దు

స్వాతంత్ర్యయోధుల పెన్షన్ రు. 750

రు 1202 కోట్ల కొత్త పన్నులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: ఆదనంగా రు 1202 కోట్ల ఆదాయం వచ్చే పన్నుల ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత రు 7337 కోట్ల లోటుతో 1989-90 బడ్జెట్‌ను ఆర్థికమంత్రి శ్రీ ఎస్.బి.చవాన్ ప్రతిపాదించారు.

ఉపాధి కల్పనకుగాను రు 50 వేలకు మించి ఆదాయం వున్న కెపిటెండ్ పన్ను పెంపుదాలపై 8 శాతం సర్‌ఛార్జిని విధించారు.

వ్యయంపై పన్నును 10 నుండి 20 శాతానికి పెంచారు.

రు 18 వేల, 20 వేలకు మధ్య ఆదాయంపై పన్నురేటును 20 శాతానికి తగ్గించారు.

మినహాయింపు ఆదాయపు పన్ను పరిమితిని రు 18 వేల నుండి రు 25 వేలకు పెంచారు.

కోళ్ళ పెంపకం ద్వారా వచ్చే ఆదాయంపై పన్ను మినహాయింపు పరిమితిని 33.33 శాతం మేరకు మినహాయించారు.

ఆదాయపుపన్ను చట్టాన్ని సరళీకరించేందుకు విస్తృతంగా చేశారు.

పేపర్, టీ, పన్నులపై ఎక్సైజ్ సుంకాన్ని పెంచలేదు.

స్క్యూడ్ గ్రేడ్‌కు సంబంధించి ప్రస్తుతం వున్న మినహాయింపులలో మార్పు వుండదు.

కాఫీ, పెట్రోల్, డీజిల్ ఆయిల్, పామోలిన్, వంటనూనెలు, జనుము దారం, బయ్యర్లోరెంటెడ్ కాంటెంట్‌పై ఎక్సైజ్ సుంకాలలో మార్పు చేయలేదు.

దుక్కి ఇనుము ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని పెంచారు.

పాలిపుపాలపై సుంకాన్ని రెట్టింపు చేశారు.

సిగరెట్లపై సుంకాన్ని మార్చు చేయడం ద్వారా రు 100 కోట్ల అదనపు ఆదాయాన్ని రాబట్టనున్నారు.

మోటారేతర వాహనాలపై ఎక్సైజ్ సుంకాన్ని రెట్టింపుచేశారు. స్టెయిన్‌లెస్ స్టీల్‌పై సుంకాన్ని పెంచడంతో ఖరీదు పెరుగనుంది.

పెట్రోలియం ఉత్పత్తులపై సుంకాన్ని పెంచారు.

ఈ ఏడాది చివరివరకు మొత్తం ఎగుమతి ప్రోత్సాహక నిధి కింద 5173 కోట్ల రూపాయలకు పెంచారు.

ఈ ఏడాది చివరివరకు మొత్తం ఎగుమతి ప్రోత్సాహక నిధి కింద 6841 కోట్ల రూపాయలకు పెంచారు.

స్వర్ణ నియంత్రణ చట్టం సడలింపు

తత్ఫలితంగా నష్టాలు ఏర్పడుతున్నాయని, ఈ పథకాన్ని ఎగుమతి ప్రోత్సాహం లభిస్తుందని భావిస్తున్నాడు.

ఈ సవరణకు సంబంధించిన వివరాలను తర్వాత రూపొందిస్తామని అందుకు అవసరమైన శాసనాన్ని త్వరలో తీసుకువస్తామని చెప్పాడు.

రు 13 వేల కోట్లతో రక్షణ బడ్జెట్

1989-90 లో రక్షణ బడ్జెట్‌ను రు 13 వేల కోట్లుగా నిర్ణయించారు.

గ్రామీణాభివృద్ధి, సామాజిక సేవలు, ఆహారం, వస్త్రాలపై సబ్సిడీలతో మొత్తం రు 9374 కోట్లను కేటాయించినట్లు చెప్పాడు.

రక్షణ కేటాయింపు 13,000 కోట్లు

గతంలో రు 7484 కోట్ల లోటును పూర్తిగా పరిమితం చేయడానికి అందనాపేయగా ప్రస్తుత సంవత్సరంలో వుండేలాగు చేయగా చట్టాన్ని సవరిస్తారు. సవరించిన మొత్తం రేటు రు 7940 గోల్డు కంట్రోల్ చట్టానికి చేసిన ఈ కోట్లు వుండగలదని అంచనా వేశాడు

సవరణ వలన లక్షలాదిమంది స్వర్ణకార్మికులు ప్రయోజనం పొందుతారు. పరిశ్రమ స్థాపించిన ఆధారాలు చరిత్రపుటలు, ఎగుమతులకు ప్రోత్సాహం లభిస్తుందని భావిస్తున్నాడు.

ఈ సవరణకు సంబంధించిన వివరాలను తర్వాత రూపొందిస్తామని అందుకు అవసరమైన శాసనాన్ని త్వరలో తీసుకువస్తామని చెప్పాడు.

"నొప్పిస్తే సారీ" : రాజీవ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: సోమవారంనాడు తాను లోక్‌సభలో చేసిన వ్యాఖ్యా ప్రతిపక్ష సభ్యులను నొప్పించినట్లయితే విచారం వ్యక్తం చేస్తున్నానని ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ మంగళవారంనాడు తెలిపారు.

లోక్‌సభ భోజన విరామ సమయానికి వాయిదా పడటానికి ముందు ఆయన ఒక ప్రకటన చేస్తూ "ఖలిస్తాన్‌ను సమర్థిస్తున్నారని ప్రతిపక్షాన్ని తాను నిందించలేదని, తాను వారిని నిందించటంలేదని" అన్నారు.

కాంగ్రెస్, వామపక్ష పార్టీలలో భాగంగానే వివిధ పార్టీలకు చెందిన పలువురు ఉగ్రవాదంలో పోరాటంలో చనిపోయారని, తాను చెప్పదల్చుకున్నానని ప్రధానమంత్రి అన్నారు. దేశ సమైక్యత, సమగ్రతకు వారు నిలిచి పోరాడారని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ అంశంపై ప్రతిపక్షంవారు స్పష్టంగా ముందుకు రావాలనుకుంటే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా వారు సానుకూల వైఖరి తీసుకోవాలని కోరుకుంటున్నానని, ప్రతిపక్షానికి చెందిన ఏ సభ్యుడు ఏ విధంగాను ఉగ్రవాదుల పట్ల ఉదాసీన వైఖరి చూపించేందుకు వారు అనుమతించబోరని ప్రతిపక్షం దేశ ప్రజలకు తెలియచెప్పాలని కూడా కోరుకుంటున్నానని ప్రధాని అన్నారు. నేను అన్న విషయం ప్రతిపక్ష సభ్యులను నొప్పిస్తే విచారిస్తున్నాను అని శ్రీ రాజీవ్ గాంధీ అన్నారు.

లోక్‌సభలో రెండోరోజు బహిష్కరణ

ఇదిలావుండగా ప్రధాన ప్రతిపక్షాలు మంగళవారంనాడు రెండోరోజు లోక్‌సభ కార్యకలాపాల బహిష్కరణ కొనసాగించగా, వారి అసమ్మతివాదులు పాంకోపార్టీ మిత్రులు ప్రశ్నోత్తరాల సమయంలో సభలో పాల్గొన్నారు. శ్రీమతి అక్బర్ జహాన్ అబ్దుల్లా, ప్రొ॥సైఫుద్దీన్ సోజ్ (నేషనల్ కాన్ఫరెన్స్), శ్రీ గోదుర్ సైకియా (పి ఎస్ పి), పి. కొంపాలైచేలు (ఎ ఐ ఎ డి ఎం కె) శ్రీ పి పెరవంబ్య (కె డి) సభలో కూర్చున్నారు.

రాజ్యసభలో వాకౌట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ సోమవారంనాడు లోక్‌సభలో చేసిన వ్యాఖ్య ఉపసంహరించుకోనందుకు నిరసనగా రాజ్యసభలో ఇంచుమించు మొత్తం ప్రతిపక్షం మంగళవారంనాడు వాకౌట్ చేసింది. నేషనల్ కాన్ఫరెన్స్ సభ్యుడు శ్రీ జి ఎల్ పట్లో ఒకే ఒక ప్రతిపక్ష సభ్యుడు వాకౌట్‌లో పాల్గొనలేదు.

ప్రధానమంత్రి నిన్న లోక్‌సభలో పంజాబ్‌లో ఉగ్రవాదానికి ప్రతిపక్షాలు బాహాటపరుస్తున్నాయని, వారి దేశ భక్తి, జాతీయత ఏపాటివని విమర్శించిన సంగతి పాఠకులకు విదితమే.

సభలో ఒక గంటసేపు గందరగోళం అనంతరం ప్రతిపక్షం వాకౌట్ చేసింది. ఆ గందరగోళం సందర్భంగా మొత్తం ప్రశ్నోత్తరాలసమయంగందించిపోయింది తమదేశభక్తిజాతీయతశంకించబడినందున తాముపార్లమెంటులో కూర్చోలేమనినలుగురు సభ్యులు శ్రీ గురుపాదస్వామి సహా పలువురు ప్రతిపక్ష సభ్యులు గట్టిగా నిరసన తెలుపడం కనిపించింది. తాము ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తున్నట్లు అరోపించబడిందని వారన్నారు.

ప్రతిపక్షాలు గట్టిగా పట్టుపట్టినమీదట, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తాను ప్రతిపక్షం వారి జాతీయతావాదం, దేశభక్తి విషయమై ప్రస్తావించలేదని స్పష్టంచేశాడు.

"నేను తప్పు చేసినప్పుడు క్షమాపణ చెప్పడానికి సందేహించలేదు. నిన్నకూడా నేను తప్పుచేశానని గుర్తించి దాని నివరిద్దామని అక్షణంలో నేను చొరపాటుమాట ప్రయోగిస్తాను దానిని నేను సరిదిద్దుతాను అంతేకాని నేను తప్పు చేయనప్పుడు క్షమాపణ చెప్పడం" అని శ్రీ రాజీవ్‌గాంధీ పాలకపక్ష సభ్యులు బల్లలు చరుస్తుండగా అన్నాడు

పార్లమెంటులో తమ పోరాటాలను బలహీనపరచాలని నెహ్రూ లాల్‌బహదూర్ శాస్త్రి మొరార్జీదేశాయి సరిదిద్దడానికి సందేశం పంపి సూచించిన ప్రధానిగుండాలని శ్రీ ఎల్ కె అద్వాని (బి జె పి) పేర్కొన్న అనంతరం శ్రీ రాజీవ్‌గాంధీ పైవిధంగాసమాధానం ఇచ్చాడు.

రాజ్యసభ ప్రారంభమైన వెంటనే నిన్న లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు ప్రధానిపై శ్రీ గురుపాదస్వామి దాడి ప్రారంభించాడు. సభ సాంప్రదాయాల ప్రకారం ప్రశ్నోత్తరాల సమయం ముగిందనానికి అనుమతించాల్సిందిగా సభ్యుడు డా॥ శంకర్‌దయాళ్‌శర్మ ప్రతిపక్షంవారికి విజ్ఞప్తి చేసాడు. ప్రతిపక్షాలను కూచోవాలని ప్రధాని డ్రామా మెయిల్ చేస్తున్నారని శ్రీ గురుపాదస్వామి విమర్శించాడు.

ముందు బెంచీలో కూర్చున్న శ్రీ దినేష్‌మొదీ, శ్రీ ఎ బి వాజ్‌పేయి, శ్రీ పి. ఉపేంద్ర ప్రధాని దేవరకుగా క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు.

ఈ దశలో ఏదో చదవడానికి కేంద్రమంత్రి శ్రీ పి. శివశంకర్ లేవగా ప్రతిపక్షంవారు ఆయనను నిరోధించారు. సమస్య బాగోగుల గురించి తాను పోవటల్లేదని శ్రీ శివశంకర్ అన్నారు. తాము ప్రధాని చెప్పింది వినడానికి సిద్ధంగా ఉన్నాం తప్ప వేరెవరూ చెప్పేది విన దానికి కాదని శ్రీ గురుపాదస్వామి, శ్రీ దినేష్‌ఘోష్ అన్నారు.

అప్పుడు ప్రధాని లేచి ప్రశ్నోత్తరాల సమయం రద్దు చేయడానికి తమ పార్టీ అత్యంత సుముఖంగా ఉన్నదని, అయితే ఇతర సభలో ప్రస్తావించిన అంశం ఇక్కడ తీసుకురావచ్చునా అనేది మీరే నిర్ణయించాలన్నారు.

ఈ సభకు చెందిన ఒక సభ్యుడు చేసిన కొన్ని వ్యాఖ్యలను ప్రస్తావించి ప్రధానమంత్రే పార్లమెంటరీ కార్యకలాపాలను ఉల్లంఘించారని శ్రీ దినేష్‌ఘోష్ అన్నారు.



బహిష్కరించిన ప్రతిపక్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: ఆర్థిక మంత్రి లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు ప్రధాన ప్రతిపక్షాలు సభనుంచి వాకౌట్ చేశాయి.

స్వతంత్ర భారత దేశంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సమయాలన్నీ బహిష్కరించడం ఇదే ప్రథమం.

ఆర్థికమంత్రి శ్రీ ఎస్ బి చవాన్ తన ప్రసంగాన్ని ప్రారంభించగానే సభలో చూడగా ప్రధాన ప్రతిపక్షాలు చెందిన సభ్యులెవరూ కనిపించలేదు. అధికార పార్టీ సభ్యులు, నేషనల్ కాన్ఫరెన్సుకు చెందిన శ్రీ ఎ.ఆర్.కాబూలి, శ్రీ సైఫుద్దీన్ సోజ్, అబ్దుల్ డి.ఎమ్.కేకు చెందిన శ్రీ పి. కొంపాలైచేలు, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కాశీప్రసాద్‌పాండే మాత్రమే సభలో కనిపించారు.

రాజ్యసభలో ప్రతిపక్షానికి చెందిన డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి ఒక్కరే కనిపించారు. మిగతావారు అధికారపార్టీ సభ్యులు. శ్రీ సుబ్రహ్మణ్యస్వామి జనతాపార్టీకి చెందినవారు.

దారిద్ర్యనిర్మూలనకోసం పథకాలు ప్రతిపాదనలతో 1989-90 సంవత్సరానికి బడ్జెట్‌ను రూపొందించినట్లు ఆర్థిక మంత్రి శ్రీ ఎస్.బి.చవాన్ ప్రకటించారు

ఉపాధి అవకాశాలను పెంచడంగా కల్పించేందుకు అవసరమైన ఆర్థికరంగానికి చురుకుదనం ప్రసాదించడం చేస్తున్నారు.

దారిద్ర్య రేఖ దిగువన వున్న ప్రతి కుటుంబంలో కనీసం ఒకరికి పూర్తి ఉపాధి కల్పించడం కీలక లక్ష్యంగావుంటుంది 1989-90 సంవత్సరానికిగాను ఇందుకు 500 కోట్లు కేటాయించారు కాగా ఉపాధికార్యక్రమాలకుగాను మొత్తం మీద రు 1711 కోట్లను కేటాయించినట్లు చెప్పారు

వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు వైద్యులు ప్రయోజనాన్ని సమకూర్చే అనేక చర్యలను ఆర్థికమంత్రి ప్రకటించారు. చిన్న గ్రామీణపరిశ్రమలను కూడా ప్రోత్సహిస్తారు. అంతేగాక ప్రస్తుతం ఉన్న నిధులను ఉపాధి కల్పన కార్యక్రమాలను కొనసాగిస్తారు.

ముస్లిం పెద్దల తీర్పు

జెద్దా, ఫిబ్రవరి 28: ప్రవక్తపరచబడిన సల్మాన్‌రష్దీపై దావా వేయాలని ప్రపంచ ముస్లింసభ నిర్ణయించింది. అయితే రష్దీని మరణశిక్షకు లేదా దోషిగాముద్రవేయలేదు మరణశిక్షకు లేదా నేరానికి ఇస్లామిక్ చట్టంప్రకారం పరిణామాలు వస్తుంది.

ఇరాన్ మినహా అనేక ముస్లిందేశాలకు చెందిన న్యాయకులు మెక్కాలో సమావేశమై ఈతీర్పు ప్రకటించారు. ముస్లింపండితులు వారంరోజులు సమావేశాలు జరిపి రష్దీనవలపై చర్చించారు.

రష్దీనవల ప్రచురణ సంస్థ పెంగ్విన్‌ను, రచయితను సన్మానించే మతేతర సంస్థలు నానారకాల బహిష్కరించడంవలనింది 46 దేశాల ఇస్లామిక్ సంస్థలు ఈసడకోరింది.

మతదర్శాలను రక్షిస్తే నవల ఉల్లంఘిస్తోందని, అనేక నాగరికదేశాల చట్టాలప్రకారం కిషన్ అనేక అంశాలు ఇందులో వున్నాయని, రష్దీ నవలపై ప్రతి విమర్శచేసే హీనస్థాయికి దిగజారుతోందని ముస్లిం న్యాయకులు సభ పేర్కొన్నది.

ఈ సభ ప్రకటన పూర్తిపాఠాన్ని సౌదీ అధికార పత్రికా సంస్థ విడుదల చేసింది.

ముస్లిం మనోభావాలను గాయపరచినందుకు సల్మాన్ రష్దీ బహిరంగంగా క్షమాపణచెప్పాలని, అనన్యాలు, కట్టుకథలతో తన నవల నిండివుందని రష్దీ ఇవ్వడం బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆ ప్రకటనలో కోరారు.

ఇదిలావుండగా సల్మాన్ రష్దీ నవల "కాటనిక్ వర్సెస్" పాఠాలను ముస్లింలను సంతృప్తిపరచడానికి రద్దుచేస్తున్నట్లు వచ్చిన వార్తలను వైకింగ్ పంపిణీదారులు ఖండించారు. మేము ప్రతులు బాగా అమ్ముడుపోతున్నాయన్నారు.

అగస్టులో విడుదల కావలసిన సౌదీ ప్రతి వాణిజ్య కారణాల దృష్ట్యా ఆలస్యం కావచ్చునని అన్నారు.

"కాటనిక్ వర్సెస్" నవలను జనానికి అందుబాటులోకి తెస్తాం, అయితే నవలకు వివరీతమైన గిరాకీ వుంది. నవలపై తలెత్తిన వివాదాలవల్ల జనసమ్మతం జరగకుండా, పుస్తకంమీద వివరీతమైన క్షమాపణ ముద్రించడం ద్వారా పుస్తకాల ప్రచురణకు విరుద్ధమైతే డిమాండ్ తగ్గుతోందని" వైకింగ్ సంపాదకుడు గార్డియన్ పత్రికకు తెలియజేశారు.

అష్టపది



వడకటంటి శృంగారం
ఒలికించని కలాలు!
ప్రభుభక్తికి అంకితమై
పాడలేని గళాలు!!

కలం గళం నులిమేనే
దుర్మార్గపు శాసనాలు!
వ్రశ్నిస్తే కుట్ర కేసు!
చెరసాలల స్వాగతాలు!!

-మధుర

విద్యుత్ బకాయిల వసూలుకు చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 28: రాష్ట్రంలో విద్యుత్ బిల్లుల బకాయిలు వసూలు చేయడానికి మండల కేంద్రంలో కంప్యూటర్‌లను ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి రామారావు మంగళవారంనాడు అసెంబ్లీలో తెలిపాడు

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీయుతులు వెన్న నాగేశ్వరరావు, ఎమ్ కాశిరెడ్డి ఎన్ ఆర్ జయదేవ నాయుడు ప్రశ్నలకు అడిగిన ప్రశ్నకు ఆర్థిక విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ ఎమ్. రాజయ్య సమాధానం చెబుతూ సభ్యులు సమస్యలు ముఖ్యమంత్రి సమాధానంచెబుతూ పైవిధంగా తెలిపాడు రాష్ట్రంలో విద్యుత్ ఉత్పాదనను పెంచగు పరిశ్రమలను అవసరం వున్నదని ఇందుకు నిధులను సమీకరించడానికి విద్యుత్ బోర్డుకు రావలసిన విద్యుత్ బిల్లుల బకాయిలను వసూలు చేయవలసిందిగా కోరడంజరిగిందని విద్యుత్ కనెక్షన్లు తీసుకున్నవారు బిల్లులను చెల్లించకపోతే విద్యుత్‌ను నిలిపివేయమని చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు

ప్రతి సంవత్సరం మూడు నుండి మూడున్నరలక్షల విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతున్నదని సగటు రెండు సంవత్సరాలలో 7 లక్షల కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని మంత్రి శ్రీ రాజయ్య తెలిపాడు

విద్యుత్ బిల్లులను వసూలు చేయడానికి గ్రామ పంచాయితీలకు అధికారాలు ఇవ్వాలని శ్రీ సి హెచ్ విద్యాసాగర్‌రావు (బి.జె.పి) కోరారు

గత రెండు సంవత్సరాల నుండి గ్రాట్ కనెక్షన్లకు సర్వీస్ కార్డులు ఇవ్వనిమాట వాస్తవంకాదని మంత్రి అన్నారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ 31-12-88 నాటికి బిల్లులు జారీచేయని సర్వీసుల సంఖ్యను 27 వేల 18 కి తగ్గించడానికి చర్యలు తీసుకున్నారని, కార్డులు జారీచేయని మిగతా సర్వీసుల సంఖ్యను తగ్గించడానికి కృషిచేయడం జరుగుతోందని మంత్రి తెలిపాడు

రాష్ట్రంలో 31-12-1988 నాటికి బిల్లులు జారీచేయని సర్వీసులపై ఒకకోటి రూపాయల మేరకు బకాయిలు ఉన్నాయని ఈ మొత్తాన్ని వసూలుచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పాడు

సింహళీయుల ఊచకోత

కొలంబో, ఫిబ్రవరి 28: శ్రీలంకలో తమిళ గెరిలాలు సోమవారం రాత్రి ఒక గ్రామాన్ని ముట్టడించి 19 మంది సింహళీయులను ఊచకోతకోశారు.

తమిళ గెరిలాలు ఎకాయెకి కర్రలతో దాడిచేసి గ్రామస్థులను సంగతులపాలు నాడిన్నట్టు తెలిపారు.

కాల్చబడి జరిగి కొందరిని కర్రలతో నరికి కొందరిని గెరిల్లాలు హతమార్చారు తమిళ ఈలం లిబరేషన్ టైగర్లు చేశారని కొలంబోలోని పోలీసులు అనుమానిస్తున్నారు. గెరిల్లాలు గ్రామస్థులు కొందరిని మర్మాంగాలు నరికి పారిపోయారు

దాదాపు 30 మంది గెరిల్లాలు గ్రామంపై దాడిచేశారని చెబుతున్నారు సరళంగా చిన్నారులు 3 మంది రక్షణ, నలుగురు స్త్రీలు తూటా పుండ్లతో ఒక కుటుంబంలోని బాధగుడు సభ్యులు మరణించారు

గ్రామస్థులను కాపాడడానికి వస్తున్న శ్రీలంక సైనిక బృందం ఒకవాహనంలో వస్తుండగా గెరిల్లాలు దారికాచి మండు పేలుడు పెట్టి చేశారు

బట్టికలోవా జిల్లా సరిహద్దులోవున్న గ్రామం వుంది తమిళ టైగర్లు ఈ గ్రామ సమీపంలో స్థావరం వుంది సింహళీయులను ఆ ప్రాంతంనుండి తరిమి వేయడానికి గెరిల్లాలు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది.

19 మంది పురుషులు 4 గురు స్త్రీలు 9 మంది కుమారులు మరణించినట్లు పోలీసులు చెప్పారు. ఎక్కువ మందిని గెరిల్లాలు నరికివేశారని సైనికాధికారి ఒకరు చెప్పాడు.

గ్రామాన్ని చుట్టూ అడవిని సైనికులు గాలిస్తుండగా తీవ్రంగా గాయపడిన నలుగురు వ్యక్తులు కనిపించారు గ్రామంలో మరో ఆస్తిని దాడి తెలియలేదు.

తమిళ ఈలంకైగానే ఈ ఘటనకానికి పాల్పడ్డారని పోలీసులు అంటారు.

అయితే తమ పాత్రలేదని తమిళ ఈలం మైనర్ నాయకులు అంటోంది ఇదే మొదటి సారి ప్రస్తుత.

AVOID GERMS & BAD ODOUR
HEALTHY CLEANLY
Use Always!
LIONS BRAND
PHENYLE
LEO CHEMICALS
The Product of LEO CHEMICALS
Marketed by
GANESH MEDICALHALL
PARK ROAD, VIJAYAWADA -1
Phones: Off. 77602 Fac 64906

కృష్ణా, గోదావరి బేసిన్‌లో మరికొన్ని త్రవ్వకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 : కృష్ణా గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలోని మరికొన్ని ప్రదేశాలలో రానున్న కొద్ది కాలంలో త్రవ్వకాలు జరపాలని నూనె మరియు సహజ వాయువులు కమిషన్ భావిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా-గోదావరి ప్రాజెక్టుపై 1988 మార్చి వరకు నూనె మరియు వాయువుల కమిషన్ రు. 795.85 కోట్లను ఖర్చు చేసిందని పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు లోక్‌సభలో అయ్యప్పరెడ్డి అడుగుతున్నదని ఆయనన్నాడు ముడుపులు పొందినవారిని గుర్తించటం, ముడుపులు పొందినవారిలో భారతీయ రెవరయినా వున్నారా అనేవయాన్ని విచారించటం భారతీయ దట్టాలు ఉల్లంఘించబడ్డాయా అన్న విషయాన్ని తెలుసుకొనటం దర్యాప్తు లక్ష్యమని ఆయనన్నాడు

మారుతీల ఎగుమతి

1989లో 2వేల మారుతీకారులను హంగేరికి ఎగుమతిచేసే ఒప్పందం జరిగిందని పరిశ్రమలమంత్రి శ్రీ వెంగళరావు లోక్‌సభలో చెప్పాడు.

కాగా యుగోస్లోవియాకూడా 600 కారులను కొనుగోలుచేసేందుకు సుముఖత వ్యక్తంచేసిందన్నాడు

బంగ్లాదేశ్, నేపాల్, బూటాన్, శ్రీలంక, మారిషస్, మాల్టా, సైప్రస్‌లకు కూడా ఈ కార్ల ఎగుమతిచేసే అవకాశాలున్నాయని అన్నాడు.

వీడియో చౌర్యం

వీడియో చౌర్యం నిషేధించేందుకు మరికొన్ని శాసనాలు చేయాలని ప్రభుత్వం భావించటంలేదని సమాచార శాఖ మంత్రి శ్రీ హెచ్ కె ఎల్ భగత్ లోక్‌సభలో తెలిపాడు.

ఈ చౌర్యాన్నినిరోధించేందుకు ఇప్పటికే సినిమాటోగ్రాఫ్ చట్టాన్ని ప్రభుత్వం సవరించిందని ఆయనన్నాడు

డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లేబోరేటరీ

ఏ. వో. కాంప్లెక్స్, హైదరాబాద్-500258

సవరణ

ఈ దిన పత్రికలో 12-12-88 నాడు టాంక్ క్లబ్ ఫెన్సింగ్ పర్మేన్ కు స్పేసర్ కొరకై ప్రచురించబడిన డి.ఎ.వి.పి. ప్రకటన నం. 686 (348) 88 కు సంబంధించి ఈ దిగువ తెలిపిన వివరణను చదువుకొనగోరడమైనది.

1) టెండరుదారీచేయుతేది 12-1-89 నకు బదులుగా టెండరు దారీచేయుతేది 1-3-89గా చదువుకొనగోరడమైనది.

2) టెండరు స్వీకరించుటకు ముగింపు తేదీని 29-3-89గాచదువుకొనగోరడమైనది.

అన్ని ఇతరవిషయాలలో ఎటువంటి మార్పులేదు.davp 686(465)88

అగ్నేయ రైల్వే టెండర్లు

కర్దారోడ్ డివిజనులో జోరండ వద్ద రైల్వే సిగ్నలింగ్ అండ్ టెలికమ్యూనికేషన్ ఎక్విప్‌మెంటు టెలికొట్టుటకు త్రవ్వకం పనులకు మరియు పై పామగ్రి సరఫరా చేసి, కేబుల్స్ వేయుటకు తక్కువధరపైన బిడ్డరు పనులకు (Tender Notice No. S&T/Con/Joranda/89/1) కోరబడుతున్నవి.

పని నుమాటు విలువ రు. 1681555/-దరావతు/సెక్యూరిటి డిపాజిటు రు. 2000/- టెండర్లను ఈ దిగువ సంతకపుదారుని ఆఫీసులో 20-3-1989 సా. 3 గం. వరకు స్వీకరించి అదేరోజు సా. 2-30 గం.కు తెరువబడును.

టెండరు డాకుమెంట్లను నెట్టు 1 కి రు. 50/- వంతున చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) సదుపరిపీడును దాఖలు చేసుకొని ఈ దిగువ సంతకపుదారుని ఆఫీసు నుండి 15-3-89 తేదీ వరకు అన్ని పనిదినములలోనూ ఉ. 11 నుండి సా. 5 గం.మధ్య టెండరు డాకుమెంట్లు పొందవచ్చును. టెండరుపారం జరీదును చీఫ్ క్యాషియర్,(కన్‌స్ట్రక్షన్)అగ్నేయ రైల్వే, గార్డెన్ రీచ్, కలకత్తా - 43 వారికి Estimate No. 3513/SIG/87. Allocation Z-650 కాతాకు జమచేయవలెను.

చీఫ్ సిగ్నలింగ్ & టెలికమ్ ఇంజనీర్, (కన్‌స్ట్రక్షన్) అగ్నేయరైల్వే, కలకత్తా - 700 043.

misc - 112
dt.22-2-89,

వేలం ప్రకటన

(1) కె. బదర్‌లాల్ సోహన్‌రాజ్ పాన్‌ప్రోకర్, లైసెన్సు నెం. సి.జి.ఆర్. నెం. 44 డోర్ నెం. 213 బజారు వీధి తిరుపతివారి వద్ద కుదవయుంచి వాయిదా పోయిన నగలు ఇతరములు 23-3-89వ తేది ఉదయం 10 గంటలకు (2) కె.వి. సోహన్‌రాజ్ అండ్ కో, పాన్ బ్రోకర్ లైసెన్సు నెం. సి. జి. ఆర్. నెం. 10 డోర్ నెం. 121 నిమ్మకాయల వీధి, తిరుపతివారి వద్ద కుదవయుంచి వాయిదా పోయిన నగలు ఇతరములు 22-3-89వ తేది ఉదయం10గంటలకు (3) మోహిని అండ్ కో, పాన్‌బ్రోకర్ లైసెన్సు నెం. సి. జి. ఆర్. నెం. 45 డోర్ నెం.191 నేతాజీరోడ్డుతిరుపతివారివద్ద కుదవయుంచి వాయిదా పోయిన నగలు ఇతరములు 24-3-89వ తేది పగలు 10 గంటలకు (4) రసీద్ అండ్ కో పాన్ బ్రోకర్ లైసెన్సు నెం. సి. జి. ఆర్. నెం. 211 బజారువీధి తిరుపతివారి వద్ద కుదవయుంచి వాయిదా పోయిన నగలు ఇతరములు 16-3-89వ తేది పగలు 10 గంటలకు (5) శ్రీ దాలాజీ పాన్‌బ్రోకర్ లైసెన్సు నెం. సి. జి. ఆర్. నెం. 4/3 డోర్ నెం. 361 గిరిపురం రెడుపతివారి వద్ద కుదవయుంచి వాయిదాపోయిన నగలు ఇతరములు 17-3-89 వ తేది పగలు 10 గంటలకు (6) మహావీర్‌చంద్ లైన్ పాన్‌బ్రోకర్ లైసెన్సు నెం. సి.జి.ఆర్. నెం. 1/15 పోస్టాఫీసురోడ్డు, రేణిగుంట వారివద్ద కుదవయుంచి వాయిదాపోయిన నగలు ఇతరములు 21-3-89వ తేది పగలు 10 గంటలకు. పై అన్ని బహిరంగ వేలంపాటలు నాలేజహిరంగంగా వేలం వేయబడునని తెలియపరచడమైనది.

గమనిక:-ఇందులోఎవరికైనా ఏవైనా అక్షేపణలున్నచో నాకు ముందుగా తెలిపిన దానినిబేలంనుండి మినహాయించబడును.

కె. యం. రామచంద్రయ్య శెట్టి, గవర్నమెంటు అప్రూవుడు వేలంధారు, 17 బజారువీధి, తిరుపతి.

తె.దే.లో 'రాజుకుంటున్న' అసమ్మతి 'కుంపటి'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 28 : తెలుగుదేశం పార్టీలో అసమ్మతి క్రమంగా రాజుకుంటున్న సూచనలు కనిపిస్తున్నాయి. 31 మంది మంత్రులను తొలగించిన తీరుతెన్నుల పట్ల పార్టీ నాయకత్వాన్ని నిలదీసేందుకు అసంతృప్తి వర్గ శాసన సభ్యులు సమాయత్తమవుతున్నారు.

ఇందుకోసం లెజిస్లేచర్‌పార్టీ సమావేశం జరపాలని పెక్కుమందిఎం. ఎల్. ఏ. లు కోరుతున్నారు. ఈ మేరకు సంతకాల సేకరణ ప్రారంభించారని, యిప్పటివరకు 40 మంది ఎం. ఎల్. ఏ. లు సంతకాలు చేశారని విశ్వసనీయవర్గాలు ధృవీకరించాయి.

కనీసం ముందుగా చెప్పాపెట్టకుండా 31 మంది మంత్రులను పూర్తిగా అవమానకరమైన తీరులో పదవుల నుండి తొలగించారని అసమ్మతితో వున్న శాసన సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

నాలుగేళ్లు సహచరులుగా వున్న వారిపట్ల యిలా ప్రవర్తిస్తే తన సంగతి ఏమిటి? కనీసం వచ్చే ఎన్నికలకు టిక్కెట్లయినా యిస్తారా లేదా అనే సందేహం వారు వ్యక్తం చేస్తున్నారు.

కామరాజు పథకంలో భాగంగా పదవుల నుండి తప్పించాలనుకున్న కేంద్రమంత్రులకు ముందుగా తెలిపి కాంగ్రెస్ తప్పించారని, కాగా యిప్పుడు యిక్కడ జరిగిందేమిటనిఅసమ్మతి వర్గానికి చెందిన ఒక ప్రముఖ సభ్యుడు వ్యాఖ్యానించాడు.

పార్టీలో తనలాగా ఆలోచించేవారు చాలామంది వున్నారని, పార్టీ అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను అరికట్టి ఇల్లు చక్కదిద్దుకొనడమే తన ఆశయమని ఆయన స్పష్టం చేశారు. సంతకాల సేకరణ విషయం ప్రస్తావించగా, ఆయన తిరస్కరించనూ లేదూ, ధృవీకరించనూలేదు. అయితే పార్టీలో జరుగుతున్న పరిణామాలు బాధాకరంగా వున్నాయని జాతీయప్రంట్ ప్రచార కార్యక్రమం చేపట్టేముందు యిక్కడ పరిస్థితిని సరిదిద్దాలని కోరగలనని చెప్పారు.

ఇదిలా వుండగా సంతకాల సేకరణ విషయం పసిగట్టిన తెలుగుదేశం నాయకులు ఇంటెలిజెన్స్ సిబ్బందిని వుపయోగించినా ఆ పని ఎవరి ఆధ్వర్యంలో జరుగుచున్నదో తెలుసుకోడానికి శాసనసభ లాబీలలో చురుకుగా ప్రయత్నాలు చేస్తున్నారు. నిన్న స్పీకర్ రాజీనామా పుకార్లతో గుప్పుమన్న శాసనసభలాబీలలో మాజీ ఎం. ఎల్. ఏ. ల సంతకాల సేకరణ అంశం చర్చగా మారింది.

కె. ఇ., జానాలకు నోటీసులు ఇవ్వలేదు

కాగా మాజీ మంత్రులు శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి, శ్రీ కె. జానారెడ్డిలకు పార్టీ షోకాజ్ నోటీసులను జారీచేసినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోకగజపతిరాజు ఖండించారు.

ఈ వార్తలో వాస్తవం లేదని అటువంటి నోటీసులను తాము పంపలేదని ఆయన విలేకరులకు స్పష్టం చేశారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిని శ్రీ కృష్ణమూర్తి కలుసుకున్నారని ఒక పత్రికలో వచ్చిన వార్తలపట్ల కూడా శ్రీ అశోకగజపతిరాజు విస్మయం ప్రకటిస్తూ, ఈ విషయం గురించి శ్రీ కృష్ణమూర్తిని అడిగితే అందులో నిజం లేదని తెలిపినట్లు చెప్పారు.

శ్రీ విజయభాస్కరరెడ్డిని తాము కలుసుకున్నట్లు వచ్చిన వార్త పూర్తిగా నిరాధారమైనదని శ్రీ కృష్ణమూర్తి కూడా విలేకరులకు తెలిపారు. ఈ వార్త గురించి శ్రీ కె. ఇ. అనుచరులు, అభిమానులు ఆయనను వాకాబు చేయగా అందులో నిజంలేదని తనను భ్రష్టుపట్టించ డానికి కొందరు ఈ విధంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన చెప్పినట్లు తెలిసింది.

శ్రీ విజయభాస్కరరెడ్డి, శ్రీ కృష్ణమూర్తి రాజకీయంగా విరోధులు కావడంతో శాసనసభ లాబీలలో పలువురు ఈ వార్త గురించి ఆసక్తిగా చర్చించుకున్నారు. శ్రీ కృష్ణమూర్తి ఈ విధంగా కలిసారా, కలిసి ఉంటే ఆయన రాజకీయంగా దెబ్బతింటారని ఒక శాసన సభ్యుడు వ్యాఖ్యానించారు.

వేధింపు చర్యలు: ఐ.ఎ.ఎస్.ల కినుక

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 28: అధికారులపై అకస్మిక దాడులుజరిపి అసత్యంస్వల్పం నిలువని కారణాల మీద వాంగ్మూలం చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడంపట్ల అఖిల భారత సర్వీసెస్ అధికారుల సంఘం తమ నిరసన ప్రభుత్వానికి రెండు సంవత్సరాల క్రితం తెలిపినని కేంద్ర నిధులింపి సంక్షేమశాఖ మంత్రి శ్రీ పి చిదంబరం మంగళవారం నాడు రాజ్యసభలో తెలియచేసాడు.

అధికారులపై విచారణ జరుపుతున్న దర్యాప్తు సంస్థలు ఆ అధికారి వ్యవహరించిన కారణం ముందుగా ఎటువంటి ప్రచారం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఐ ఏ ఎస్ అధికారుల సంఘం గత ఏడాది నవంబరు 28న సమావేశం జరిపిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందని మంత్రి తెలిపాడు.

అఖిలభారత సర్వీసెస్ లో ఉన్నత స్థాయిలో ప్రమోషన్లు మొత్తంమీద సమతూకంలోఉండాలని, ఇతరస్థాయిలలో ఆ పదవుల స్థాయి, బాధ్యతలకు అనుగుణముగా జరగాలని ఆంధ్రప్రదేశ్ ఐఏఎస్ అధికారుల సంఘం కేంద్రాన్ని కోరిందని కూడా శ్రీ చిదంబరం పేర్కొన్నాడు

సంఘం విజ్ఞాపనపత్రం కేంద్రప్రభుత్వానికి ఇటీవలే అందిందని, అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమని వేధిస్తోందనటం సంఘం చేసిన ఆరోపణ ప్రభుత్వంధృష్టికి పత్రికలలోవచ్చినవార్తల ద్వారా వచ్చిందని అయన అన్నాడు.

కోనసీమలో 'వదంతుల' భయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 28 అందమైన కోనసీమ, కేరళ సుందరప్రదేశాలను మరపించేసే తూర్పుగోదావరి జిల్లాలోని సెంట్రల్‌బెల్ట్ ప్రాంతం.గత కొద్దిరోజులుగా భయం గుప్పెట్లో నలిగిపోతోంది. పదిరోజులక్రితం ఒకటి రెండుగ్రామాల్లో గృహదహనాలు ప్రారంభం కావడం అందుకు కారణమైంది. క్రమంగా అక్కడక్కడా చెదురుమదురుగా ఇవి జరుగుతున్నాయి. 10-12 గ్రామాల్లో 40 కేసులు వరకు సమోదు అయ్యాయి.

అయితేజరిగిన స్వల్ప సంఘటనలు అంతగా అక్కడి ప్రజానీకాన్ని భయపెట్టాల్సిన స్థితి ఏ విధంగానులేదు.

కొందరు పనిగట్టుకొని వదంతులను పుకార్లను వ్యాప్తి చేయడంతో ఆ ప్రాంతం అంతా అట్టుడుగిపోతోంది.

కోనసీమలో ముఖ్యంగా పూర్వపు రోజుల కాలూకా ప్రాంతం అంతా రాత్రి వేళలో అప్రకటిత కర్ఫ్యూ క్రింద నలుగుతున్నాయి..

పోలీసు బందాలు కొన్ని ప్రధాన కూడలిలవద్ద గస్తీ పుంటున్నాయి. రాత్రి పొద్దుపోయి ఎక్కడకు వెళ్ళాలన్నా వీలు పడటంలేదు.

అయాగ్రామాల్లో యువకులువ్యవస్థందాటి బృందాలుగా పీర్చడి గస్తీలు కాస్తున్నారు.

ఎవరన్న ఎక్కడకన్నా వెళ్ళాలన్నా వాడుఅడిగిన ప్రశ్నలన్నిటికీ ఓపికగా జవాబు చెబితేగాని వెళ్ళేపరిస్థితి లేదు. విచారణకి వెళ్ళేవాడు సరిగా జవాబులేకపోతే జేబులో పుంచుకొని వెళ్ళాల్సిందే.

అంతరాత్రివేళ ఎందుకు వస్తున్నారో సంతృప్తికరమైన సమాధానం చెబితే తప్ప ముందుకు వెళ్ళేస్థితి లేదు.

జరిగిన ఘటనలు స్వల్పమైనవయినా ప్రచారం మమ్మరంగా సాగుతోంది. వదంతులు బ్రహ్మాండంగా వ్యాప్తిలోనికి వచ్చాయి. జనం అమాయకత్వాన్ని అసరాగా తీసుకొని కొందరు స్వార్థపరులు వదంతులను బాగా వ్యాప్తిచేస్తూ ప్రజలను మరింత భయపెట్టి వేస్తున్నారు.

వాస్తవానికి కొన్నిగ్రామాలలోవాకబు చేసి చూస్తే మా గ్రామంలో ఏసంఘటన జరగలేదుగాని, మా ప్రక్క ఫలానాగ్రామములో ఏదో జరిగిందంటే, కాగితాలపై ఏదో వ్రాసి అతికిందారట, ఫలానావారి ఇల్లు తగలబెడతామని వ్రాసారట, రాత్రి కొందరు అనుమానాస్పదంగా ఆ గ్రామములో కనిపిస్తే పట్టుకొందామని ప్రయత్నిస్తే పారిపోయారట అని అన్నీ "అట" లలోకూడిన సమాధానాలు వస్తున్నాయి.

తీరావాళ్ళు చెప్పిన గ్రామానికి వెళ్ళి ఏమండీ మీ గ్రామంలో ఇలా జరిగిందా అని అడిగితే అవ్వే అటువంటిదేమీ లేదుకానండి, ఈ ప్రక్కన ఫలానా గ్రామంలో మాత్రం ఏదో జరిగిందట. అని అక్కడివాడు మళ్ళీ ఏ కదుపు పెట్టడం.ఇదీ అక్కడి పరిస్థితి- రాజకీయ పార్టీల వారు కొందరు రాజకీయ రంగు పులుముతున్నారు. పాఠకులు తీర్పుకోవడానికి మరికొందరు పరిస్థితిని ఆసరాగా తీసుకొంటున్నారు. స్వార్థపరులు, సంఘవిద్రోహులు ప్రచారం వైపుచేయగా వుండోంది.

ప్రభుత్వంపట్ల,అధికారయంత్రాంగంపైన విశ్వాసం కొరవడటం ప్రజలు మరింతగా భయపడటానికి కారణమవుతోంది.

విజయవాడలోను ఈ చట్టుప్రక్కల మూడునాలుగు జిల్లాల్లోను గత డిసెంబరు చివరివారంలో జరిగిన సంఘటనలు జరిగిన దరిమిలా అదే ప్రాంతానికి చెందిన కోనసీమ ప్రాంతంలో ఈ "రెగులా" పుట్టడం ఇక్కడ గమనార్హం. ఎప్పటో రెండు మూడు దశాబ్దాల క్రితం రెండుపులాల వారిమధ్య ఒక అగ్రహారం ది. నికి చెందిన ఒక కులం తగాదా ఆ ప్రాంతంలో జరుగుతూ వుండేవి. అయితే క్రమంగా అవెదద దారిపోయి బాదావు ప్రశాంతంగానే ఇంతకాలం వుంటూ వస్తోంది.

ఇప్పుడు కొత్తగా తలెత్తిన గొడవ చూస్తే 1970 ప్రాంతంలో విజయవాడలో జరిగిన సంఘటనలు గుర్తుకు వచ్చేవిగా ఉన్నాయి. ఇలాగే రాత్రంతా తాగారాలుచేసి గస్తీ కాయకోవలసి వచ్చేది తీరా కొద్దిరోజులు అన్నీ వద్దుమడిగిపోయాయి.

అసలు సంఘటనల కంటే వదంతుల వల్ల భయంభయంగా గడుపుతున్న కోనసీమ కొద్దిరోజుల్లోనే మామూలు స్థితికి వచ్చి రీడుతుంది.

'మూసీ'తీర అక్రమణలు తొలగిస్తాం

హైదరాబాద్ ఫిబ్రవరి 28: నగరంలో మూసీనది తీరప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న కొంత అక్రమణదారులనుతొలగించవలసిందిగా అదేశాలు జారీచేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు మంగళవారంనాడు అసెంబ్లీలో తెలిపారు

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ నాగేశ్వరరావు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ పర్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ వడ్డి రంగారావు సమాధానం చెప్పటంతో అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ నగరంలో రోడ్డు నిర్మాణం మరియు విస్తరణ ప్రధాన కారణమని, మూసీనది తీరప్రాంతంలో వ్యవసాయం మూలం అక్రమణవల్ల రోడ్డుమధ్య వెడల్పు తగ్గిపోయిందని అన్నాడు

నగరంలో ట్రయినేజీ నిర్మాణాలకు తగిన నిధులులేని కారణంగా పన్నులు వేస్తుంటే సభ్యులే ఎందుకు ప్రశ్నిస్తారని రోడ్డు నిర్మాణానికు కార్పోరేషన్‌కు పన్నులువేయమనండి అని ముఖ్యమంత్రి అన్నాడు.

హైదరాబాద్ నగరపాలకసంస్థ మురికి కాలువలలోని పూడికను తొలగించడం లేదని, అవి రోడ్డు పెంపకకేంద్రాలుగా తయారవుతున్నాయన్నమాట వాస్తవం కాదని పురపాలకశాఖ మంత్రి శ్రీ వడ్డి రంగారావు ప్రధానప్రశ్నకుసమాధానంగా చెప్పారు.

నగరంలో నగరపాలక సంస్థ అన్ని మురికికాలువలనుండి పూడికను నియమిత కాలంలో తొలగించి వెంటనే ఎండ్ద్వారాదాన్ని తరలిస్తున్నారని ఆయన తెలిపాడు.

రోడ్డు పెరిగిపోవడానికి కారణం కూడా రోడ్డువెడల్పుకోసం కారణం నివారణ చట్టం అమలుకు కేంద్రరాష్ట్రానికి అనుమతి ఇచ్చిందని ముఖ్యమంత్రి జోక్యం చేసుకొంటూ తెలిపాడు

లిక్కర్ ఇండియా గత 12 నెలల నుంచివ్యవస్థపదార్థాలుసుమారుగా పదిరోడ్డుదుకుతున్నదని కొన్ని పరిశ్రమలు కోట్లు నుంచి స్టేలీనుకు రావటం వ్యర్థ పదార్థాలు పెరిగిపోయి రోడ్డుపెరిగిపోతున్నాయని అయన అన్నాడు రోడ్డు గురించి పలువురు సభ్యులు ఆందోళనలో స్పీకర్ తీర్మానం చేసుకుంటూమూసీనదిలో వ్యవసాయం చేయకూడదని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది అధికారులు అమలు జరపడము లేదని నా దృష్టిలోనే కాదు ముఖ్యమంత్రి ఇంటిలో కూడా రోడ్డు పెరుగుతుందని అన్నాడు,

పంజాబ్ హత్యల జవాబుదారి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 : గత మూడు మాసాలలో, పంజాబులోను, చండీఘర్‌లోను ఉగ్రవాదులు హింసాకాండలో 328 మంది బలి అయ్యారని, 181 మంది గాయపడ్డారని రేడియోగా కాబినెట్ మంత్రి శ్రీ బూటాసింగ్ సోమవారంనాడు లోక్‌సభలో చెప్పడించాడు.

శ్రీ బూటాసింగ్ సభ్యులకు యిచ్చిన లిఖితపూర్వకసమాధానంలో 1988నవంబరు,1989జనవరి నెలల మధ్య 122 మంది ఉగ్రవాదులు హతమయ్యారని, 1056మందిని అరెస్టుచేయడంజరిగిందని వివరించారు. ఈ సమయంలో 200 పోలీసులు, 82 ఎ.కె-47 రైఫిళ్ళు, పెద్దఎత్తున మందుగుండు సామగ్రి కూడా పట్టుబడిందన్నాడు.

రాష్ట్రప్రభుత్వాన్ని చచ్చేదాకా ఉరితీయాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 28 : ప్రజాస్వామ్య వ్యతిరేక నిరాదరణకు అభివృద్ధి నిరోధక కార్యకలాపాలకుపాల్పడుతున్న ఈ ప్రభుత్వాన్ని చచ్చేదాకా ఉరితీయాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని కాంగ్రెస్ శాసన సభ్యుడు డా॥ వై ఎస్ రాజశేఖరరెడ్డి పేర్కొన్నాడు

సోమవారం నాడు శాసన సభలో బడ్జెట్ పై చర్చ ప్రారంభిస్తూ డా॥ రాజశేఖరరెడ్డి మైదరంగా అన్నాడుబడ్జెట్‌లో చెప్పుకోదానికిగర్వకారణమేకీలేదని అభివృద్ధి కార్యక్రమాలకి కేటాయింపులో అసమానతలున్నాయని ప్రాదాన్యతారంగాలకి సరియైన కేటాయింపులు లేకుండా అభివృద్ధినిరుంధించబడుతున్నారని డా॥రెడ్డి విమర్శించాడు.

తెదే ప్రభుత్వానికి బడ్జెట్ అంటే కనీస అవగాహనలేదని ఆయన అన్నాడు డా.రెడ్డి తన ప్రసంగంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావుపైన శ్రీ నారా చంద్రబాబునాయుడుపైనకొన్ని వ్యాఖ్యలు చేయకుండ తెదే పార్టీ సభ్యుడు తీవ్ర అర్థంతరాన్ని తెలుపుతూ ఆ వ్యాఖ్యలని రికార్డుల నుంచి తొలగించాలని పేనల్ స్పీకర్ శ్రీ ఎర్రంనాయుడిని కోరాడు.

ఈ సందర్భంగా తెదే పక్షంవారికి కాంగ్రెస్ పక్షంవారికి మధ్య వాగ్వివాదం కూడా జరిగింది చివరకు పేనల్ స్పీకర్ శ్రీ ఎర్రంనాయుడు సభలో లేనివ్యక్తి (శ్రీ చంద్రబాబు)పై ఉన్న వ్యాఖ్యలను రికార్డు నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించాడు.

నంద్యాలగడులంలేని ముఖ్యమంత్రి వివరీతంగా ఇష్టవచ్చినట్లారని డా॥ రాజశేఖరరెడ్డి వ్యాఖ్యానించాడు "ఆడ కోట్ల అంత్రం అత్మగౌరవ మంటాడు కాని 31 మంది మంత్రుల అత్మగౌరవాన్ని ఏంచేశాడు? నీకు అత్మగౌరవాన్ని కాపాడుకోలేక పోయాడా?" అని డా॥ రెడ్డి వ్యాఖ్యానిస్తూ మంత్రుల రాజీనామాలు శ్రీ ఎన్ టి ఆర్ గవర్నర్‌కు సమర్పించారా లేక ఉద్వాసన చెబుతున్నట్లు రాశారా అనే విషయం సభకు తెలియచేయాలని డిమాండు చేశాడు

"అయితే ఆయన బయట మాత్రం బడ్జెట్ రీక్ అయినందుకు నైతికబాధ్యత వహించి మంత్రులు రాజీనామాలుచేశారని సర్వత్రూరమైన ప్రచారాలు చేస్తున్నాడు

మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం : మంత్రి హామీ

కాకినాడ, ఫిబ్రవరి 28 : రాష్ట్ర రోడ్డురవాణామంత్రి శ్రీ రోట జువ్వి రావు ఈరోజు కాకినాడలో పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మారుమూల గ్రామాలకు ఏదో ఒక సమయంలో నైనా బస్సులు తిరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

రోడ్డురవాణా సంస్థ బస్సులలో దూర ప్రయాణాలకు శాసనసభ్యులకు ప్రస్తుతం ఒక సీటు రిజర్వుచేస్తున్న విధానంగానే, పత్రికాప్రతినిధులకు కూడా ఒక సీటు రిజర్వుచేసే విధానాన్ని పరిశీలిస్తామన్నాడు గుర్తింపు పొందిన జర్నలిస్టులకు జిల్లా స్థాయిలో ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం రాష్ట్రస్థాయిలో కాంట సభ్యులపై ప్రయాణ సౌకర్యముకూడా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. (వి)

నూలుమగ్గాలపై ద్రావకం పోశారు: పోలీసుకు ఫిర్యాదు

చీరాల, ఫిబ్రవరి 28 : (నవవార్త) : స్థానిక మునిసిపల్ కౌన్సిలరు శ్రీఅవ్వాడు ముసయ్య మరియు అతని తమ్మునికి చెందిన నూలుమగ్గాలపై గుర్తుతెలియని కొందరు వ్యక్తులు యాసిడ్‌పోసి నష్టపర్చినట్లు శ్రీ ముసయ్య పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇది తన రాజకీయ ప్రత్యర్థుల దురుద్దేశ్యంగా అయిన పేర్కొన్నాడు. ఇది ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో తన తమ్మునిమీద ఇదే విధంగా ద్రావకం పోయగలరనే భయమును వెలిబుచ్చుతూ తనకు రక్షణ కలిపించవలసిందిగా పోలీసులను కోరాడు.

సంఘటిత జరిగాయి లేదా, ఈ విధముగా జరిగిందనినట్లు చెబుతుంది. (వి)

కామాంధులకు కఠిన కారాగార శిక్ష

కాకినాడ, ఫిబ్రవరి 28 : ఒక వివాహితను సామూహికంగా మానభంగం చేసిన నేరంకింద అయిదుగురు యువకులకు పదిసంవత్సరాలు కఠినకారాగారశిక్ష విధించాడు.

ఇక్కడ జగన్నాథపురంలో రెండున్నర సంవత్సరాలక్రితం 20సంవత్సరాల వివాహితను ఈ అయిదుగురు యువకులు సామూహికంగా మానభంగంచేసిన నేరముపై ఈ రోజు స్థానిక ప్రిన్సిపల్ అడిషనల్ సెషన్సు జడ్జి ఈ శిక్షవిధించారు.

ఈ 10 సంవత్సరాల కారాగారశిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ 3 వందలు జరిమానా కూడా విధిస్తున్నట్లు తీర్పులో అయన పేర్కొన్నాడు.

నిందితులు జాన్సా సోమేశ్వరరావు, చనిపోయిన వెంకటసత్యనారాయణ, వనిశ వనాగేంద్రప్రసాద్, అల్లాడి ప్రసాద్, కారంశెట్టి వీరవెంకటసత్యనారాయణ అలం యజ్ఞనారాయణ వీరందరూ 25 నుండి 30 సంవత్సరాల వయస్సులోపు వారే.

జూఫిలిం ప్రదర్శించిన ఇరువురి అరెస్టు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 28 : కాకినాడ ఎ సిటీ సినిమా థియేటర్లలో బ్లూఫిలిం ప్రదర్శిస్తున్న నేరానికి ఏ. నారాయణ మరియు మద్దుకుంట శేషగిరిరావులను అరెస్టుచేసి వారినుండి టి. వి. మరియు సి. ఆర్ సి క్యాసెట్లను స్వాధీనం చేసుకున్నాడు.

కాగా ఆదివారం పంజాగుట్టలో శ్రీమతి కార్తీక అన్నపూర్ణమ్మ 26 తేదీన సాయంత్రం 6 గంటలకు ఒక గదిలో టి. వి. చూస్తుండగా గుప్త తెలియని వ్యక్తులు పోలీసులమని తన్నగా నుమాన, డ 2 వేల విలువగల బంగారు వస్తువులు దొంగిలించారని, ఒక పత్రిక పాత్రికేయుడు దర్యాప్తు చేస్తున్నారని పెల్లడయితే అదిబడ్జెట్ లీక్ అవటం కాదు

ఏదైనా సదుకుంటిన పన్నువిధిస్తున్నారనే విషయం ముందుగా బయటపడితే బడ్జెట్ లీక్‌గా దానిని తీవ్రంగా పరిగణించవచ్చు. అప్పుడయినా ఆర్థికమంత్రి రాజీనామా కోరాలి"అంటూ శ్రీ ఎన్ టి ఆర్ పై ఒక వ్యాఖ్య చేయగా పేనల్ స్పీకర్ శ్రీ ఎర్రంనాయుడు ఆ వ్యాఖ్యను రికార్డులనుంచి తొలగిస్తున్నట్టు ప్రకటించాడు.

ఈ సందర్భంలోనే తెదే పక్షసభ్యులెవరో "అది మా పార్టీ వ్యవహారం నువ్వెవడు చెప్పేందుకు" అని అరిచాడు దానికి శ్రీ రెడ్డి సమాధానమిస్తూ" అయ్యా ఇది పార్టీ సదస్యకాదు ప్రభుత్వ సదస్య బడ్జెట్‌కి సాకురో తొంగిచటంగరికాదు బడ్జెట్‌రోడు ఇంత ఉందని, ఫలానా ఫలానా కాపు ఇంతింత కేటాయిస్తున్నారని చెల్లడయితే అదిబడ్జెట్ లీక్ అవటం కాదు

ఏదైనా సదుకుంటిన పన్నువిధిస్తున్నారనే విషయం ముందుగా బయటపడితే బడ్జెట్ లీక్‌గా దానిని తీవ్రంగా పరిగణించవచ్చు. అప్పుడయినా ఆర్థికమంత్రి రాజీనామా కోరాలి"అంటూ శ్రీ ఎన్ టి ఆర్ పై ఒక వ్యాఖ్య చేయగా పేనల్ స్పీకర్ శ్రీ ఎర్రంనాయుడు ఆ వ్యాఖ్యను రికార్డులనుంచి తొలగిస్తున్నట్టు ప్రకటించాడు.

ఖుఖారీకి తాఖీదు

బొంబాయి, ఫిబ్రవరి 28 : ఢిల్లీలోని జామామసీదు షాహీ ఇమామ్ సయద్ అబ్దుల్ బుఖారీ బొంబాయిలో రెండు మాసాలవరకు ప్రవేశించరాదని నగర పోలీసు అధికారుడు నోటీసు జారీ చేశారు. బొంబాయిలో ప్రస్తుతం నెలకొన్న రాంతి భద్రత

ఇరుకళల పరమేశ్వరీ దేవస్థాన నూతన కార్యవర్గం

నెల్లూరు ఫిబ్రవరి 28 (నవవార్త): జిల్లాలో ఎంతో ప్రాముఖ్యం సంతరించుకున్న శ్రీ ఇరుకళల పరమేశ్వరీ దేవస్థానం నూతన కార్యవర్గం ఎంపికకోసం ఇటీవల సమావేశం జరిగింది. ఈ సమావేశం శ్రీ వేటూరి ఆదినారాయణ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా నెల్లూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ రాగళ్ళపాక రమేష్‌రెడ్డి విచ్చేసి నూతనంగా ఎన్నికైన దేవస్థానం ట్రస్ట్‌బోర్డు అధ్యక్షులు శ్రీ దాట్ల వెంకటరావు బోర్డు సభ్యులు శ్రీ బండి దాంకోటిరెడ్డి శ్రీమతి పెద్దారెడ్డి పంకజమ్మలను అభినందించారు.

కేవలం కంటితుడుపే

తిరుపతి ఫిబ్రవరి 28 (నవవార్త): మహిళలు కర్చిస్తున్న హక్కులు అనునుంచి కేవలం కంటితుడుపుగానే ఉన్నాయని పద్మావతి మహిళ కళాశాల 37వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ కడప జిల్లా పోలీసు సూపరింటెండెంటు దీప్ ప్రతిపాదన అన్నారు.

మహిళలను పురుషులు తమ అదుపాజ్ఞలలో చూస్తున్నారని ఆమె అన్నారు. 1921లో వరకట్నం నిషేధం చట్టం వచ్చిందని కానీ నేటివరకు కనీస కర్య తీసుకొనబడలేదన్నారు. ఇళ్ళలో మహిళలు కట్టు దాసినలుగా ఉన్నారని రామా పేర్కొన్నారు. ప్రభుత్వం నిరంతరం రూపొందించి నప్పటికీ రాజకీయ చైతన్యం ఇంత వరకూ కల్పించబడ లేదన్నారు.

పద్మావతి మహిళా విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ శ్రీ రంగయ్య సభకు అధ్యక్షత వహించారు. రెండవ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కమలామీనన్ స్వాగతం పలికారు.

వాకాడులో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో అమీనాబాద్ బి.ఆర్.సి ఉన్నత పాఠశాలవారు ప్రదర్శించిన పట్టుపరిశ్రమ విభాగం.

భద్రాద్రిలో నూతన భవన సముదాయం

భద్రాచలం, ఫిబ్రవరి 28 (నవవార్త): రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు భద్రాద్రి దేవస్థానం అభివృద్ధి గురించి ఎటువంటి చింతన వహించనవసరంలేదని తిరుమల తిరుపతి దేవస్థానం భద్రాచలం మండలి అధ్యక్షుడు శ్రీ దేవరపల్లి సీతారామయ్య అన్నాడు.

ఆదివారం ఉదయం గం. 10-30కి స్థానిక కళ్యాణమండపం సమీపంలో 11 లక్షల 40 వేల రూపాయల వ్యయముతో నిర్మించనున్న నూతన కార్యాలయ భవన సముదాయానికి అడుగు లాంఛన ప్రాయంగా శంకుస్థాపన చేశాడు.

తరవాత జరిగిన సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ నాపురెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ప్రాముఖ్యత సంతరించుకొన్న పుణ్యక్షేత్రాలలో భద్రాచలక్షేత్రం ప్రత్యేకమైన కట్టడాలు, కళ్యాణమండపాలు నిర్మించాలని సైర్మన్‌నుకోరాడు. ఈ నూతన భవన నిర్మాణంకోసం పేనిన వనారాయి రామన్న శతాబ్దంలో దివ్య జ్యోతిగా వెలగగలదన్న ఆశాభావాన్ని కూడా కమీషనర్ వ్యక్తపరచాడు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన జిల్లాకలెక్టర్ శ్రీ ఇంపావులూరి యశోధర రామకృష్ణారావు మాట్లాడుతూ దివిజన్‌లో వున్న మూడు ప్రసిద్ధ క్షేత్రాలలో కేవలం భద్రాచలం పట్టణాలు మాత్రమే అభివృద్ధి కనుసన్నలలో వున్నాయని మరో క్షేత్రమైన శ్రీరామగిరి మాడమూలలో వుండటం వలన ఎటువంటి అభివృద్ధికి నోచుకొనక పోవటంపట్ల తన విచారాన్ని వ్యక్తపరుస్తూ, వెంటనే చారిత్ర ప్రసిద్ధమైన శ్రీరామగిరి ఆలయాన్ని అభివృద్ధి చేయవలసినదిగా ఆయన దేవాదాయ అధికారులకు విజ్ఞప్తి చేశాడు.

భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం భద్రకర్తృ మండలి అధ్యక్షుడు శ్రీ దోళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచలం రామునికి ఆలయ అభివృద్ధికి కృషి చేయటంలో తమ పూర్తి సహాయాన్ని అందించాలని టి.టి.డి. సైర్మన్ శ్రీ సీతారామయ్యను కోరాడు. ఈ సందర్భంగా శ్రీ సీతారామయ్యకి శ్రీ వెంకటేశ్వరరావు శ్రీ స్వామి వారి వస్త్రాలను బహూకరించాడు.

నెల్లూరులో 'సంచార కళాశాల'

నెల్లూరు, ఫిబ్రవరి 28 (నవవార్త): స్థానిక ఎ.పి.నగర్‌లో 1982లో ఆవిర్భవించిన జి.వి. ఆర్. ఆర్. జూనియర్ కళాశాల 1983లో ఎ.కె. నగర్‌కు మార్చడం జరిగిందని, తిరిగి అక్కడ నుండి సంతపేటకు మార్చడం జరిగిందని, ఇలా ఈ కళాశాల పట్టణం అంతా సంచరిస్తూ "సంచార కళాశాల"గా రూపుదిద్దుకొందని ఆ కళాశాల స్టాఫ్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేసారు.

కళాశాల పాలకవర్గం అసమర్థత కారణంగా ఎంతో అభివృద్ధి చెందవలసిన కళాశాల స్వంత భవనం లేక, వున్న అద్దె భవనానికి అద్దె చెల్లింపక కష్టాలి కడలిలో కొట్టు మిట్టాడుతుందని, ఈ కళాశాలలో ఉపాధ్యాయులకు అందులో సగం కూడా ముట్టడం లేదని, ఆ కొద్ది జీతం ప్రతినెల సక్రమంగా అందడం లేదని ఆయన తెలిపారు. 4 నెలలనుండీ జీతాలు పాలకవర్గం ఇవ్వలేదని తాము ఎలా బ్రతకాలో అర్థంకాని పరిస్థితిలో బ్రతుకు బండి సాగిస్తున్నామని ఆయన చెప్పారు.

ఈ కళాశాలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ కనీస వసతులు లేనిదే ఇవ్వమని ప్రభుత్వం తిరస్కరించినట్లు, కళాశాల పాలకవర్గం సహృదయంతో వైదొలగి కళాశాల యాజమాన్యం స్టాఫ్‌కు అప్పగించాలని, అట్లు చెయ్యనిపక్షంలో తాము ప్రత్యక్ష చర్యలకు పూను కుంటామని ఆయన హెచ్చరించారు.

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ముగింపు

నెల్లూరు, ఫిబ్రవరి 28 (నవవార్త): వాకాడు ఎస్.వి.కె.ఆర్ ఎడ్యుకేషనల్ కాంప్లెక్స్‌లో గత నాలుగురోజులుగా జరుగుతున్న 25వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ముగిసాయి. ఈ ముగింపు ఉత్సవానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ అనంతు నారాయణరెడ్డి, విద్యాశాఖ మంత్రి శ్రీమతి ఎర్నేని నీలాదేవి పాంపిక సంస్కృతశాఖామంత్రి శ్రీమతి. అప్పల సూర్యనారాయణ హాజరయ్యారు. సభకు అధ్యక్షత వహించిన మంత్రి శ్రీ శ్రీ అనంతరాము నారాయణరెడ్డి ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ రామారావు కృషివల్ల సరకు రావలసినదంతా అందిస్తామని కాలకారణంగా రాలేకపోయారని, మంత్రులైన మా ముగ్గురిని పెళ్ళి దాలదారికలకు తన అనుభవాలు అందజేయమని చెప్పారని అన్నాడు. వైజ్ఞానికశాస్త్రంలో నేడు అగ్రగామి దేశాలే ప్రపంచంగా వున్నాయని భావించేవారికి ఈ ప్రదర్శనలు తిలకిస్తుంటే కృషిచేస్తే మనదేశం వైజ్ఞానికరంగంలో ముందుంటుందని రంగాలదారికలు చాటిచెబుతున్నారని అయన అన్నారు.

ఒకప్పుడు ఈ దేశంలో ఎంతోమంది ప్రఖ్యాతులు చెప్పుకున్న ఈ వాకాడు సంస్థలకు ఇప్పుడు ప్రాముఖ్యత తగ్గిపోయిందని అయన చెప్పాడు.

అలాగే స్థానికంగా అగిపోయివున్న భద్రపరంలోని మామిడికాయల ప్రక్రియ నిర్మాణం జరిగేదానికి కృషి చేస్తానని అయన హామీ ఇచ్చాడు. జిల్లాలోని కరువు పరిస్థితి గురించి ముఖ్యమంత్రితో వివరించామని త్వరలో కరువునివారణ కార్యక్రమాల పనులు జరుగుతాయని అయన ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు.

రాష్ట్రంలో మొదటిసారిగా ఈ 25వ వైజ్ఞానికప్రదర్శనలు గ్రామీణ ప్రాంతములో నిర్వహించినందుకు వాకాడు విద్యా సంస్థల కరస్పాండెంటు శ్రీ ఎస్. దాస్కరరెడ్డిని అభినందించాడు.

ముఖ్య అతిథి విద్యాశాఖ మంత్రి శ్రీమతి ఎర్నేని నీలాదేవి ప్రసంగిస్తూ నిరుద్యోగ సమస్య పెరుగుతున్న ఈ తరుణంలో వృత్తి విద్యా కోర్సులకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ వృత్తి విద్యలు ఉద్యోగాలకు ఎదురు చూపులు చూచకుండా తమ స్వంత భవిష్యత్తు దిద్దుకోవడానికి సహకరిస్తాయని అనుకున్నారు, ప్రైవేట్ ప్రభుత్వ సహాయంతో రెండవ దశగా ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకం క్రింద ప్రతిగ్రామంలోను పాఠశాల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని అమె చెప్పారు. భారతదేశం వైజ్ఞానికరంగంలో అభివృద్ధి సాధిస్తుందన్న ఆశాభావాన్ని అమె వ్యక్తంచేసారు. సమాజంలోని నిరక్షరాస్యతనిర్మూలనకు అందరూ పాటుపడాలని అమె కోరారు.

బహుమతి ప్రదానంగావిచ్చేసిన మంత్రి శ్రీ అప్పల సూర్యనారాయణ వైజ్ఞానిక రంగంలో మనపట్టు సాధించిన ప్రగతే దేశభవిష్యత్తుకు మూలకారణమని అన్నాడు గ్రామీణ ప్రాంతాల్లో ఈ వైజ్ఞానికప్రదర్శనలు జరుపడం వలన గ్రామీణ జనాల్లో మూఢ నమ్మకాలను రూపుమాపి రద్దుకాని అభివృద్ధికి దోహదం చేసుకోవడం జరుగుతుందని తెలిపాడు. పాంపిక సంస్కృతి పెరుగుతుందని తెలిపాడు. ప్రభుత్వం "పెద్దపీట వేసిందని చెప్పాడు. స్వాతంత్ర్యం సిద్ధించేందుకు కృషి చేసిన విధంగా భారతంలో అందరూ అభివృద్ధి కార్యక్రమాలకు కృషిచేయడం కార్యక్రమాలకు పాటుపడాలని, అప్పుడే ఈ దేశం అభివృద్ధిచెందుతుందని అయన ఉటంకించాడు.

జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ చేగా నరసింహారెడ్డి వెంకటగిరి శాసన సభ్యుడు శ్రీ సాయికృష్ణ యాచేంద్ర, గూడూరు శాసన సభ్యుడు శ్రీ అల్లి దుర్గాప్రసాద్ సూళ్ళూరుపేట శాసన సభ్యుడు శ్రీ పుచ్చయ్య రాష్ట్ర పంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ ఎస్. పంచ్రశేఖర రెడ్డి ప్రసంగించారు.

ప్రదర్శనల్లో నెలకొల్పిన వారికి ముగ్గురు మంత్రులు బహుమతులు అందించారు.

వరంగల్లు జిల్లా కు జిల్లాకు విశాఖపట్నం జిల్లాకు నెల్లూరు జిల్లాకు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు లభించాయి.

జిల్లా సమాచారశాఖ గత మూడు రోజులుగా ఆ ప్రదర్శన ఏర్పాట్లకు కృషి చేసి విజయవంతం చేశారు. 23 జిల్లాల నుండి 233పాఠశాలలు 320మంది విద్యార్థులు 306మంది ఉపాధ్యాయులు ప్రదర్శనల్లో పాల్గొన్నారు.

రొటేషన్ పద్ధతికే ఉపాధ్యాయుల సుముఖత

తిరుపతి, ఫిబ్రవరి 28 : డిపార్టుమెంట్ హెడ్‌లు, డీన్‌లు, ప్రిన్సిపల్‌ల విషయంలో రొటేషన్ పద్ధతి ప్రవేశ పెట్టిన ఫలితంగా మర్దన నివారించడానికి విద్యావేత్తల మధ్య మంచి మానవ సంబంధాలు అభివృద్ధి అవసరాన్ని మాజీ విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షులు ప్రొ. ఎం. వి. రామశర్మ, ప్రొ. జి. ఎస్. రెడ్డి, నొక్కి పలికారు. యు. జి. సి. సూచనమేరకు ఈ పద్ధతి ప్రవేశపెట్టబడింది.

విద్యా సంబంధమైన పదవులు రొటేషన్ పద్ధతిపై శనివారం ఇక్కడ సెనెట్‌హాలులో శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యాన బహిరంగ చర్చ జరుపబడింది. తొలిసారిగా జరుపబడిన ఈ సమావేశంలో పాల్గొన్న ఎక్కువ మంది ఈ పద్ధతి కొనసాగింపునకు సుముఖత వ్యక్తం చేశారు. బోర్డు ఆఫ్ వైర్మన్ సమస్యల పరిష్కారం చేపట్టడాన్ని కూడా కొందరు సుముఖత వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయులందరూ టీమ్ వర్క్‌తో పని చేయాలని మాజీ ఉపాధ్యక్షులు తమ ప్రధాన ఉపన్యాసాలలో పేర్కొన్నారు. రొటేషన్ పద్ధతి కొనసాగాలని వారు అన్నారు.

సభకు సంఘ కార్యవర్గ సభ్యులు ప్రొ. కె. సీతారామ్ అధ్యక్షత వహించారు. సంఘం అధ్యక్షుడు ప్రొ. జె. హనుమంతాచారి మాట్లాడుతూ ఈ పద్ధతి ప్రవేశపెట్టిన తరువాత ఎనిమిదేళ్ళ అనంతరం వివిధ ఉపాధ్యాయుల అభిప్రాయాలు తెలుసుకొనడానికి గాను బహిరంగ చర్చ అవసరమయ్యిందని తాము అభిప్రాయపడ్డామన్నారు.

సంఘ కార్యదర్శి ప్రొ. వై. ప్రభాకరరెడ్డి తొలుత స్వాగతం పలుకగా ప్రొ. ఆర్. ఆర్. రెడ్డి, ప్రొ. వెంకటరమణ, ప్రొ. కె. వి. నారాయణరావు, డా. సి. కేశవరావు, ప్రొ. సి. రాజారావు, డా. ఎస్. పాల్. ఎస్. సీతారామ్‌శర్మ, ప్రొ. ఎం. వి. నాయుడు, ప్రొ. వి. ఎల్. ఎస్. రెడ్డి ప్రసంగించారు. సంఘ కార్యదర్శి శ్రీ పి. ప్రభాకరరెడ్డి వందన సమర్పణ చేశారు.

ఖైదీల మర్దణ

నెల్లూరు ఫిబ్రవరి 28 (నవవార్త): జిల్లా జైలులోవున్న జైదీలోని ఇద వర్గాల ఖైదీలు ఇటీవల ఘర్షణపడటంతో అందులో ఒక ఖైదీ తీవ్రంగా గాయపడ్డాడు.

ఇదవర్గానికి చెందిన ఖైదీలు ఎంతో పేరుమోసిన నేరస్తులుకాగా గత కొద్ది రోజుల క్రితం వారిని గుంటూరులోని జిల్లాజైలునుండి ఇక్కడకు తరలించడం జరిగిందని జిల్లాజైలు సూపరింటెండెంటు శ్రీ రామమోహనగుప్త తెలిపాడు.

మూత్రశాలలు వినియోగించుకోవడం కోసంఏర్పడ్డవివాదంఎట్టకేలకుఘర్షణకు దారితీసింది.

గుంటూరుపురంకు చెందిన కొందరు ఖైదీలు ఒక వర్గంగా. తెనాలికి చెందిన ఖైదీలు మరోవర్గంగా ఏర్పడి ఒకవర్గం బ్యారెదుద్దు అయుధంగా మరోవర్గం వారిపై దాడిచేసి బ్యారెదుద్దు కూడా విరిచివేశారు. ఘర్షణలో గాయపడ్డ ఖైదీని ప్రభుత్వ వైద్యశాలలో చేర్చించినట్లు జైలు సూపరింటెండెంటు తెలిపాడు.

విషం త్రాగి యువతి మృతి

నెల్లూరు, ఫిబ్రవరి 28 (నవవార్త): నూజ్వీడుపేట పరిధిలో గల దేగావారి కండ్రిగ గ్రామానికి చెందిన శ్రీమతి ఎం. సుదర్శనమ్మ మనస్థిమితం లేక విషం త్రాగడంతో పరిస్థితి విషమించగా అమెను మద్రాసులోని వైద్యశాలకు తరలించారు. ఆమె మద్రాసులో మరణించింది. నూజ్వీడు పేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని శవం

నెల్లూరు, ఫిబ్రవరి 28 (నవవార్త): అర్కాకూడు సమీపంలోని వెంకట్రావు పల్లెలోని పంటకాలవలో గుర్తుతెలియని వ్యక్తి (40) పడి మరణించి ఉండగా అర్కాకూడు పోలీసులు కనుగొన్నారు. ఆ కాలువలోని పూడికలో కూడుకుపోయాడని పోలీసులు తెలిపారు శవాన్ని అర్కాకూడు ప్రభుత్వ వైద్యశాలకు శవపరీక్ష నిమిత్తం పంపారు.

మత్స్యకారులకు ఇళ్లు

వెంకటగిరి, ఫిబ్రవరి 28 (నవవార్త): తడ మండలంలోని బీముడివారిపాలెం, లక్ష్మీపురంలో శాశ్వత గృహనిర్మాణ పథకం కింద రు.2 లక్షల వ్యయంతో 25 మత్స్యకారుల కుటుంబాలకు నిర్మాణం చేసే గృహాలకు మండలాధ్యక్షుడు శ్రీ బి. సుందరయ్య శంకుస్థాపన చేశారు.

శివరాత్రి మహోత్సవాలు

కడపజిల్లాలోని శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాములు వారి మఠంలో మఠాధిపతులు శ్రీ వీరలోగ వసంత వెంకటేశ్వరస్వామి అధ్వర్యంలో శ్రీ మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాలు వచ్చేనెల 5 నుండి 9 వ తేదీవరకు జరుగుతాయని మఠం మేనేజర్ శ్రీ పి. వెంచలయ్య తెలిపారు.

విజిలెన్స్‌వారి దాడి

వెంకటగిరిలో నెల్లూరు జిల్లా నిఘా విభాగం పోలీసు సూపరింటెండెంటు శ్రీ జయరామి రెడ్డి ఆధ్వర్యంలో వాణిజ్యశాఖ అధికారులు, వ్యాపార సంస్థలపై దాడిచేశారు. ఇతర ప్రాంతాల నుండి సరకులు దిగుమతి చేసుకునే విషయంలో లావాదేవీలున్నట్లు దాడిలో బైటపడిందని తెలిసింది.

జె. ఎ. సి. ర్యాలి

సూళ్లూరుపేట, దొరవారిసత్రం, తడ మండలాలకు చెందిన సుమారు 300 మంది ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు ర్యాలి నిర్వహించారని సూళ్లూరుపేట జె.ఎ. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. షరీఫ్ తెలిపారు.

శ్రీవారిని దర్శించిన శ్రీపతి రాజేశ్వర్

తిరుమల, ఫిబ్రవరి 28 (నవవార్త): రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ శ్రీపతి రాజేశ్వర్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినతరువాత మొదటిసారిగా తిరుమలసందర్శించారు. శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేద ప్రజలకు తగిన అవసరమైన కూడు, గుడ్డ ఇళ్ళువంటి కనీసవసరాలను తీర్చడానికి కృషి చేసిందని తెలిపాడు.

ఇప్పటివరకు ఆదుకుల ఇళ్ళునిర్మించామని ప్రతిసంవత్సరం రాష్ట్రాన్నర లక్షల ఇళ్ళు పట్టిస్తామని తెలియజేశారు. ఇళ్ళు ఇచ్చేప్పుడు వెనుకబడిన తరగతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. వారి ఆర్థికస్థితిగతులను అనుసరించి వారినుండి చందా కట్టించుకోవడం జరుగుతుందని తెలిపాడు.

స్థానిక శ్రీ బాలాజీనగర్‌లోని ఇళ్ళకు ముందువైపు కొంతమంది వారి ఇష్టంతో కట్టుకున్న గదులను టి.టి.డి.వాడు తొలగించాలని ఆలోచిస్తున్నట్లు ఈ విషయం గూర్చి మంత్రిని అడిగా తాను మరుసటి రోజు బాలాజీనగర్ సందర్శించి తగిన సూచనలు ఇ.ఓ.కి చెప్పగలనని తెలిపాడు

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలు

తిరుమలనుండి తిరుపతికి వెళ్తున్నఒక కారు మొదటి మలుపువద్ద వేగం అదుపు తప్పడంతో మలుపువద్ద గోడకుగుద్దుకుంది డ్రైవర్‌కి కారులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి స్వల్పగాయాలయ్యాయి వారిని అక్కడున్న అస్పత్రికి తరలించారు రెండవ టౌన్ ఎస్.ఐ. కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నాడు.

దారుణ హత్య

మణుగూడు, ఫిబ్రవరి 28 (నవవార్త): మణుగూడు మండలంలోని కమలాపురం గ్రామంలో దొంగతనం చేశాడనే ఆరోపణపై కొంపల్లి కిష్టయ్య (55)ను గ్రామపంచాయితీ సిబ్బంది సమక్షంలో దారుణంగా కొట్టగా అయనమృతి చెందాడు.

గ్రామస్థులు మేనిగం చంద్రయ్య ఇంటిలో దొంగతనం జరిగింది. అయితే దొంగ తమ ఇంటిఅల్లుడు బస్సికోటయ్య అని వాపు గుర్తించారు.

మరుసటి రోజు పంచాయితీ పెద్దలు సమావేశమయ్యారు. చంద్రయ్య తమ అల్లుడు కోటయ్యని కొట్టడం జరిగింది, తాను చేసిన నేరాన్ని ఒప్పుకుంటూ తనతో పాటు కొంపల్లి కిష్టయ్య కూడా ఉన్నారని కోటయ్య అన్నాడు.

పంచాయితీ పెద్దలు కిష్టయ్యను పిలిచినా రానకు ఏ పనుందో రెండనుని అయన పేడుకున్నాడు. అతను చెప్పేది వినకుండా మనగం చంద్రయ్య వితకటగా కర్రతో కొంత దాడి చెప్పాలో, కొట్టడంలో కిష్టయ్యపిల్లిడి పోయాడని గ్రామస్థులు తెలిపారు. కుప్పకూలిపోయిన కిష్టయ్యను అయన తమ ఇంటికి రిక్షాకు వెళ్ళిపోయాడు. అ చెప్పినట్లు రక్షణకోసం అతను ఆ రోజు రాత్రి ఇంటిలో కన్నుమూశారు. అతని తలమీద బలమైన గాయం లయ్యింది.

మనగం చంద్రయ్య, కొంత దాడులను హత్యా నేరం క్రింద పోలీసులు అరెస్టు చేశారు. మృతదేహాన్ని బూర్గంపాడ్ అస్పత్రికి తరలించారు.

తరని అన్యాయం

మణుగూడు,ఫిబ్రవరి28 (నవవార్త): 1/70 చట్టం నవరించడం గిరిజనులకు తీని అన్యాయమని బస్తా యువజన సమాఖ్య సభ్యుడు శ్రీని. సత్యనారాయణ అన్నాడు.

ట్రాక్టర్ అడగబోతే గొడ్డలి దెబ్బ

నెల్లూరు, ఫిబ్రవరి 28 (నవవార్త): సంగం మండల పరిధిలో గల కోంగుట్ల గ్రామంలోని ఎ. రవీంద్రరెడ్డి అనే రైతు అదే గ్రామానికి చెందిన సి.హెచ్ జయరామిరెడ్డి అనే రైతును ట్రాక్టర్ బదులు కావాలని అడుగుదోగా ట్రాక్టర్ ఓనర్ జయరామిరెడ్డి రవీంద్రరెడ్డిని గొడ్డలితో కొట్టగా తీవ్రమైన గాయాలు తగిలాయని పాఠకులు ఇందుకు కారణమని సంగం ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించామని సంగం పోలీసులు తెలియజేశారు.

మైనారిటీ పోటీ

నెల్లూరు, ఫిబ్రవరి 28 (నవవార్త): ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయం దూరవిద్య ఉద్యోగుల సంఘం సహకారంతో ఎస్.వి. విశ్వవిద్యాలయం ఆవరణలో జరిగాయి, సంయుక్త కార్యదర్శి శ్రీ వి. మల్లయ్య సభలను ప్రారంభించారు. ఉస్మానియా, ఆంధ్రా, కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాల నుండి 60 మంది సభ్యులు హాజరయ్యారు. ఎస్. వి. యు. అధ్యక్షులు శ్రీ ఎమ్. కె. నుస్రావాపు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యక్షులు శ్రీ విఠపాలయ్య. శ్రీ లక్ష్మీనారాయణ. శ్రీ యాదయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

నెహ్రూ ఫోటో ప్రదర్శన

స్థానిక బాలాజీ భవన్‌లో నెహ్రూ 66 జయంతి సందర్భంగా వచ్చేనెల 7న నెహ్రూ ఫోటో ప్రదర్శన నిర్వహిస్తారు.

కలిదిండి గ్రామ పంచాయితి

వేలం ప్రకటన

రె. క. సంఖ్య 30/89, తేది: 27-2.89

కృష్ణాజిల్లా కలిదిండి మండలము, కలిదిండి గ్రామ పంచాయితీ పరిధిలో ఈ దిగువ నుదహరించిన ఆయుఉపయోగ పరిశ్రమలు ది 10.3-1989వతేదీ శుక్రవారం మధ్యాహ్నం 2-00 గంటలనుండి కలిదిండి గ్రామపంచాయితి కార్యాలయములో ఈ పంచాయితి కార్యనిర్వహణాధికారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగానీ బహిరంగ వేలము చేయబడును. పాటలలో పాల్గొనువారు ఈ క్రింది ఉదహరించిన మొత్తములను మరియు రెవెన్యూ అధికారినుండి సార్వాన్సీ సర్టిఫికెటు పొంది పాట సమయమున దాఖలు చేయవలెను. మిగిలిన వివరములు ఆఫీసు పని వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పాట వివరము	సార్వాన్సీ మొత్తం	దరావత్తు
1)	1989-90వ సం॥మునకు కలిదిండి గ్రామపంచాయితి సోమవారము సంతలో దుకుణములు వసూలుచేసుకొనే హక్కు.	రు.15,000	500
2)	1989-90 వ సం॥నకు కలిదిండి గ్రామ పంచాయితియందు రోజువారీ సంతలో దుకుణములు వసూలు చేసుకొను హక్కు.	రు.8,000	500
3)	1988-89 వ సం॥నకు కలిదిండి గ్రామ పంచాయితికి సక్కలు కాబడిన పాత పేపర్ల పాట.	—	10
4)	1988-89వసం॥నందు పంచాయితి స్వీపరుచే తుడిచిన చెత్తాచెదారముపాట	—	10
5)	1988-89వ సం॥నకు కామరచెట్ల యందలి జమ్ము పాట.	—	10
6)	1988-89వ సం॥నకు పి.డబ్ల్యు.డి మార్జిన్‌లో జమ్ము పాట.	—	10
7)	1988-89వ సం॥నకు రోడ్డుమార్జినుల యందలి కాపీయాకుల పాట.	—	10

(సం॥) బి. కృష్ణంరాజు,
కార్యనిర్వహణాధికారి.

1989 Calender with Glamour & Grandeur

నవ చలన చిత్ర వార పత్రిక

సినిమారంజని

కొంటికో యింటికో పొంచ్రు!!

1989 కేలండర్!

మీ అభిమాన నాయికా, నాయకుల విశిష్ట వర్ణ చిత్రాలను మీ సొంతం చేసుకోండి!!

★ డెమ్మీ సైజులో (సినిమారంజని - మనోరంజని సైజు) ఆరు పేజీలు! వెల - 4 రూపాయిలే!

★ మీ దగ్గరలో వున్న ఆంధ్రపత్రిక ఏజెంటుతో కాపీని ముందుగానె రిజర్వు చేసుకోండి!

రియో, ఫిబ్రవరి 28 : ఇక్కడ జరిగిన 2 గంటల 31 నిమిషాల గ్రాండ్ ప్రిక్స్ టెన్నిస్ టోర్నమెంట్లో బోరిస్ బెకర్ టైటిల్ సాధించాడు. అర్జంటైనా క్రీడాకారుడైన గిలెర్మో విలాస్ తో జరిగిన ఫైనల్స్ లో 6-3 7-6 స్కోరుతో బెకర్ విజయం సాధించాడు. గ్రాండ్ ప్రిక్స్ టెన్నిస్ టోర్నమెంట్లో పెట్రగ్రేడు ఇది 7వ టైటిల్.

ఆస్ట్రేలియా 1981-82 సంవత్సరాలలో ప్రపంచ నంబర్ వన్ క్రీడాకారుడిగా నిలిచాడు. గ్రాండ్ ప్రిక్స్ టెన్నిస్ టోర్నమెంట్లో ఎక్కువ టైటిల్స్ సాధించిన వారిలో మెక్రో 10వ స్థానంలో వున్నాడు.

మార్చి 21 నుంది రంజిత్ సింగ్ హాకీ పోటీలు

అమృతసర్, ఫిబ్రవరి 28 : 20వ అంతర్జాతీయ మహారాజా రంజిత్ సింగ్ గోల్డ్ కప్ హాకీ టోర్నమెంటు మార్చి 24 నుంది 31 వరకు జరుగనున్నది.

ఈ టోర్నమెంటు నిర్వహించేందుకు దాదాపు 10 లక్షల రూపాయలు అవసరమవుతాయని అంచనా వేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు.

బోర్గ్ బెకర్‌కు టైటిల్

మెల్బోర్న్, ఫిబ్రవరి 28 : ఇక్కడ జరిగిన 6 గంటల 2 నిమిషాల 500 డాలర్ల అమెరికా ప్రొ టెన్నిస్ టోర్నమెంట్ సింగిల్స్ టైటిల్ ను బోర్గ్ బెకర్ కు 1,23,800 డాలర్లు మరియు టైటిల్ 61,900 బహుమతిగా లభించాయి.

ఆంధ్ర ఫుట్‌బాల్ జట్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 : సంతోష్ ట్రాఫీ కోసం అస్సాంలోని సిల్చార్‌లో జరుగనున్న జాతీయ ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టును ఎంపిక చేశారు. ఈ జట్టుకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన పల్లంగ నాయకత్వం వహిస్తారు.

జట్టులోని సభ్యులు : పల్లంగ (కెప్టెన్) మహ్మద్ హాషా (వైస్ కెప్టెన్), మహ్మద్ ముస్తఫా, అల్లావుద్దీన్, గిరిధర్, ఇస్తీకర్ అలంఖాన్, కొండారావు, షేక్ అహమ్, శ్రీనివాసరెడ్డి, రామచంద్రరావు, మహ్మద్ జకీరుద్దీన్ అంజాద్ సయ్యద్ నిస్సార్ మనోహర్, గంగాధరరెడ్డి అప్పర్ అవధ్ బలిబుద్దీన్, హమీద్, ఇస్మాయిల్ బి. రమేష్‌కుమార్, సులేమాన్ పాహాయత్ పాల్ విక్టర్ కోచ్‌గాను, మీర్జా అసదుల్లా బాబ్ మేనేజర్‌గాను వ్యవహరిస్తారు.



ఉత్తమ నటుడు విరంచివి, ఉత్తమ నటి రామప్రియ, దర్శకులు దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ తదితరులకు రేంబో-ఆర్కిడ్ అవార్డులు అందిస్తున్న కేంద్ర మంత్రి శ్రీ కృష్ణకుమార్

జాన్ మెకన్రోకు లీయోన్ టెన్నిస్ టైటిల్

సూపర్‌వారు. కమ్మకాలర్స్ 107పార్లు టైటిల్ గెల్చుకొని అత్యధికంగా వుంటగా ఇవాన్ లెండల్ 94 టైటిల్స్‌తో ద్వితీయ స్థానంలో వున్నాడు.

జాన్ మెకన్రో సరసంలో మూడవ స్థానాలు ప్రపంచంలోనే నంబర్ వన్ టెన్నిస్ టైటిల్‌ను, నాలుగవసారి అమెరికా టెన్నిస్ టైటిల్‌ను గెల్చుకున్నాడు.

ఈ టోర్నమెంట్‌లో టైటిల్ సాధించడం వల్ల మెక్రో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తాను లిటిల్ ఎక్కువ పాయింట్లు వచ్చినవి, ఈ సంవత్సరం మరికొన్ని టైటిల్స్ గెల్చుకోగలనన్న విశ్వాసం వ్యక్తంచేశాడు.

రంకింగ్ లిస్టులో ప్రస్తుతం మెక్రో 8వ స్థానంలోను, జిమ్మీ కానర్స్ 9వ స్థానంలోనూ వున్నారు.

మెక్రోకు 52 వేల 200 డాలర్లు, జిమ్మీకోనర్స్‌కు 26వేల100డాలర్లు బహుమతులు లభించాయి. ఈ మ్యాచ్‌లో మెక్రో చూపిన అద్వితీయమైన ప్రతిభ అతని పూర్వ వైభవాన్ని స్ఫురణకు తెచ్చింది.

మైనర్స్‌లో టోనీ బెకర్ మూడవ సెట్లలో 7.6. 6-1, 6-3 స్కోరుతో అమెరికాకు చెందిన టిమ్‌ను దెబ్బతిని విజయించాడు. ఈ మ్యాచ్‌లో బెకర్ సర్వింగ్ బ్యాక్‌హాండ్ షాట్లు అమోఘముగా వున్నాయని బెకర్‌కు 1,23,800 డాలర్లు మరియు టైటిల్ 61,900 బహుమతిగా లభించాయి.

ఆకాశవాణి 1-3-89

ఉదయం

6-10 అధ్యాత్మ రామాయణ కీర్తనలు

7-00 సూక్తిసుధ

7-15 క్రీడా సంచికా కార్యక్రమం

11-40 ఉన్నత పాఠశాలకి

సాయంత్రం

5-30 యువవాణి

6-26 పల్లె సీమలు

8-00 జానపద గేయాలు: శ్రీ సి. పాండురంగారావు బృందం

8-15 నారాన్

9-30 లలిత సంగీతం శ్రీ ఎం. కామేశ్వరశాస్త్రి

9-45 హిందీ పోగ్రాం

10-00 కుమార సంభవం (హరికథ): శ్రీమతి కె. మల్లేశ్వరి

సత్తార్‌కు పి.హెచ్.డి

తిరుపతి ఫిబ్రవరి 28 : (నవవార్త) మహాత్మాగాంధీ, ఎం.ఎస్. రామ్ మానవతావాదంపై శ్రీ ఎస్. అబ్దుల్ సత్తార్‌కు శ్రీ ఎస్.వి. విశ్వవిద్యాలయం పి.హెచ్.డి. పట్టా ఇచ్చింది.

బెంగాల్ అసెంబ్లీలో ముష్టియుద్ధం

కలకత్తా, ఫిబ్రవరి 28 : పశ్చిమ బెంగాల్ శాసనసభలో నిన్న జరిగిన ఎంతగని తీరులో అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య దుష్టియుద్ధం జరగటమేగాక గవర్నర్‌పైన సహితం దాడి జరిగింది.

బడ్జెట్ సమావేశాల ప్రారంభంలోజరిగిన ఘటనలను ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు వివరిస్తూ "నేను చాలా కాలం నుంచి సభలో సభ్యుడిగా వున్నాను. అయితే ఈ రోజు జరిగిన ఘటనలు గతంలో ఎన్నడూ జరగలేదు. గవర్నర్‌పై కాంగ్రెస్(ఐ)కాన సభ్యులు దాడిచేశారు"అని అన్నాడు.

కాంగ్రెస్ (ఐ) నాయకుడు అబ్దుల్ సత్తార్ వివరణ ప్రకారం గందరగోళ మధ్య ఐదుగురు సభ్యులు గాయపడ్డారు. సీనియర్ నాయకులు, డి.ఎస్.టి.యు.సి. రాష్ట్రశాఖ అధ్యక్షులైన సుప్రతి ముఖర్జీ అస్వస్థులయారని శ్రీ సత్తార్ అన్నాడు.

గందరగోళ పరిస్థితుల మధ్య కాంగ్రెస్(ఐ) కానసభ్యులందరు వాకౌట్ చేయగా, సభను వాయిదావేశారు.

గందరగోళ పరిస్థితులలో గవర్నర్ తన ప్రసంగాన్ని పూర్తిచేయలేకపోయినట్లు చూస్తూవుండగా స్పీకర్ శ్రీహెచ్.ఎ.హలీం ఆశ్చర్యం చేసుకుని ప్రసంగం చదివినట్లు పరిగణించాలని చెప్పాడు.

రెట్రోస్పెక్ట్ ప్రభుత్వ వ్యతిరేకంగా పోస్టర్లు ప్రదర్శించి దరిండ్ కాంగ్రెస్ సభ్యులు ప్రవేశించడంతో గొడవంతా మొదలయింది. బెంగాల్‌లాండ్ కంట్రాక్టర్ డేస్ కంపెనీ తదితర కుంభకోణాలలో పాల్గొనన్నట్లు ప్రభుత్వంలోని మంత్రులు కూడా అడ్డంగా పట్టుకున్నారు. అలాంటి కూడా తొలగించిన తర్వాత గవర్నర్ వెళ్ళిపోయారు.

సిపిఐకు పార్లమెంట్ సభ్యుడు టి. ఎస్. రామాంగ్ హత్యను గవర్నర్ ప్రసంగంలో పేర్కొనకపోవటానికి తాము కాంతియుతంగా అసమ్మతి వ్యక్తంచేస్తుండగా పైగొడవ జరిగినట్లు కాంగ్రెస్(ఐ) నాయకుడు శ్రీ సత్తార్ చెప్పాడు. సభ వెలుపలకూడ తమ్మపైన సిపిఐకు చెందిన యువులు, ఎంఎల్‌ఎలు కలసి దాడిచేశారని అయనన్నాడు. గవర్నర్‌పై తాము దాడిచేశామనడాన్ని ఆయన తిరస్కరించాడు.

కలిగింపులో పశ్చిమబాంగ మంత్రి కిరణ్మయానందా కూడా పాల్గొన్నట్లని ఆరోపించాడు. రెట్రోస్పెక్ట్ ప్రభుత్వం రూపొందించిన ప్రసంగాన్ని గవర్నర్ నూడల్‌హాస్ చదువుతుండగా తమ సభ్యులు గవర్నర్ గోడ్యాక్ అనినినాదాలు చేసినమాట వాస్తవమేనని అబ్దుల్ సత్తార్ అంగీకరించాడు. డీనిస్తున్నశాంతిభద్రతల పరిస్థితిని ప్రస్తావించనందున తాము నిరసన వ్యక్తంచేశామన్నాడు.

మింగాగా గవర్నర్‌ను సభ నుండి తీసుకుపోయే సమయంలో కొంత గొడవ జరిగింది. పైలాయింపు జరిగిన కాంగ్రెస్ (ఐ) సభ్యులను సిపిఎం, సభ్యులు ప్రక్కకు నెట్టివేసి ఆయనను కారువద్దకు తీసుకువచ్చారు. మరో కాంగ్రెస్ సభ్యుడు కూడ అడ్డంగా పడుకున్నారు. అలాంటి కూడ తొలగించిన తర్వాత గవర్నర్ వెళ్ళిపోయారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల ఫలితాలు

విజయవాడ, ఫిబ్రవరి 28 : 22వ కృష్ణాజిల్లా వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీలు స్థానిక కైస్లో ఇండోర్ స్టేడియంలో ఆదివారంనాడు జరిగాయి. కృష్ణాజిల్లా వెయిట్‌లిఫ్టింగ్ సంఘం ఈ పోటీలను నిర్వహించింది.

ఈ పోటీలను కృష్ణాజిల్లా స్పోర్ట్స్ అథారిటీ కార్యదర్శి శ్రీ కె. ప్రభాకరరెడ్డి ప్రారంభించారు.

ఈ పోటీలో కె ఆర్ సి ఎడ్ విజయవాడ జట్టు 179 పాయింట్లు సాధించి టీమ్ చాంపియన్‌షిప్ గెల్చుకున్నది. 152పాయింట్లు సాధించిన మచిలీపట్నం జట్టుకు ద్వితీయస్థానం, 100 పాయింట్లు సాధించిన కృష్ణాజిల్లా స్పోర్ట్స్ అథారిటీ తృతీయస్థానం లభించాయి.

బహుమతి ప్రదానోత్సవ సభకు కృష్ణాజిల్లా వెయిట్ లిఫ్టింగ్ సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ చెన్నుపాటి సుబ్బారావు అధ్యక్షత వహించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా-వెయిట్ లిఫ్టింగ్‌కోచ్ శ్రీ ఎమ్. ఎస్. గోపాలకృష్ణ శర్మ విశేషంగా బహుమతులను అందజేశారు.

ఈ పోటీలకు శ్రీ టి. రామారావు (ఎ.సి.ఎస్. డబ్ల్యు ఎల్.ఎ. సంయుక్త కార్యదర్శి) ప్రధాన న్యాయమూర్తిగాను, శ్రీ ఎమ్. ఎస్. గోపాలకృష్ణశర్మ, శ్రీ కె. అప్పారావు (కృష్ణాజిల్లా వెయిట్ లిఫ్టింగ్ సంఘం ఉపాధ్యక్షులు) పైడ్ జడ్జిలుగాను వ్యవహరించారు.

శ్రీయుతులు బడేటి వెంకటరామయ్య, క్యామసుందర్, ఎస్ వీరభద్రం, ఎం.వి. స్వామి కె వెంకటేశ్వరరావు మాజేటి ఉపేంద్రరావు, ఆర్ అబ్బులు ఎ. ఆదినారాయణలతో సహా పెక్కు మంది వెయిట్ లిఫ్టర్లు ఈ పోటీలో పాల్గొన్నారు.

ఈ పోటీలో ఈ దిగువ పేర్కొనబడిన వారు వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో గెలుపొందినట్లు కృష్ణాజిల్లా వెయిట్‌లిఫ్టింగ్ సంఘం కార్యదర్శి శ్రీ ఎమ్.ఎస్. లక్ష్మీనారాయణశర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

52కిలోల విభాగం(పై) : 1.సి.ఎస్. సుబ్రహ్మణ్యం 2.ఎమ్.బిలా వెంకటేశ్వరరావు 3. మహ్మద్ జాకీర్ హుస్సేన్ 56 కిలోల విభాగం(బాంటమ్) : 1.వి. ఆంజనేయులు 2 ఎ ఆదినారాయణ 3. షేక్ కరిమి

60కిలోల విభాగం (ఫీదర్): 1.ఆర్ అబ్బులు 2. ఎస్. వెంకట్ 3 ఎస్.సూరిబాబు

67.5కిలోల విభాగం(వైట్‌వెయిట్): 1 ఎమ్ ఎస్ ఎల్ శర్మ 2 ఎస్ వీరకుమార్ 3 ఉ రవి

75 కిలోల విభాగం (మిడిల్) : 1 కె శ్రీనివాస్ 2 మహ్మద్ యాకూబ్ 3 ఆర్ నాగేశ్వరరావు 82-5 కిలోల విభాగం (వైట్‌హెవీ): 1 కె రమణబాబు 2 ఆర్ సీతారామ్ 3 జి ఎస్ వి ప్రసాద్ 90 కిలోల విభాగం (మిడిల్ హెవీ) : 1 డి తవకరావు 2 షేక్ వలీ 3 ఆర్ కృష్ణ 100 కిలోల విభాగం (హెవీ): 1 ఎ సురేష్‌కుమార్.

మహిళా విభాగం

44 కిలోల విభాగం (ఫేదర్‌వెయిట్): 1. ఎస్ సుజాత 2. ఆర్ జయశ్రీ

48కిలోల విభాగం (ఏస్ వెయిట్): 1 వి జయంతి 52కిలోల విభాగం(వైట్) 1 కె దూర్గాలక్ష్మి 2 ఎ రమణమ్మ 56 కిలోల విభాగం (బాంటమ్): 1 కె బాలియా.

నూతన పి. సి. సి. కమిటీ పట్ల హర్షం

పాలకొండ ఫిబ్రవరి 28 (నవవార్త) : రాష్ట్ర పి.సి.సి ఉపాధ్యక్షులుగా శ్రీ గొర్లె శ్రీరాములనాయుడు, కార్య నిర్వాహక సభ్యులుగా శ్రీ పైడి శ్రీరామమూర్తి, అర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ నియమితులయినందుకు, కాంగ్రెస్ నాయకులు శ్రీ డి బ్యామారావు సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీ పి నర్సింగరావు హర్షధ్వనం వ్యక్తం చేశారు వారిని నియమించినందుకు రాష్ట్ర పి.సి.సి అధ్యక్షులు శ్రీ జనార్దన రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ దీనికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని వీరి నాయకత్వంలో ఉత్తర ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగలదన్న ఆశాభావాన్ని వారు వ్యక్తంచేశారు

గురునాథరావు మాష్టారు గుండెపోటుతో మృతి

శ్రీకాకుళం ఫిబ్రవరి 28(నవవార్త): ప్రముఖ రంగస్థల కళాకారుడు సినీదర్శకులు సంగీతం గురునాథరావు మాష్టారు (గురునాథ్ అట్టు వ్యవస్థాపకులు) ఇటీవల గుండెపోటుతో మరణించారు. వీరి వయస్సు 60 సంవత్సరాలు వీరికి భార్య ఇద్దరు కుమారులు గలరు. శ్రీకాకుళంలో అనేక కళాసంస్థలు ప్రముఖులు వీరి మరణంపట్ల సంతాపం వ్యక్తం చేశారు.

తిరుపతి స్కాట్లకు మరాడు షీల్డులు

తిరుపతి, ఫిబ్రవరి 28 (నవవార్త) : హిందీ పక్షోత్సవాలను నిర్వహించాడు. చిత్తూరుజిల్లా స్కౌట్లు,గైడ్లు, టి.టి.డి. కేంద్రీయ సంస్కృతవిద్యాపీఠం మాడ స్కౌట్లు, గైడ్లు సంయుక్తంగా నిర్వహించిన ప్రిన్సిపాల్ డా॥ ఎం.చాలను బ్రహ్మణ్యం మూడుషీల్డులను గెల్చుకున్నారు. ఈర్యాలీ తొలుత శ్రీ ఎస్.శాస్త్రి స్వాగతంపలికాడు. ఈనెల 24వతేదీన ముగిసింది.

శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజ స్కౌట్లు,గైడ్లు ఉత్తమస్కౌట్లుగా ఎంపిక చేయబడ్డారు. 11 మంది స్కౌట్లను రాయ సుర స్కౌట్ అవార్డునకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా స్కౌట్లు, గైడ్ల కమిషనర్ శ్రీమతి కె. హనుమాయమ్మ అధ్యక్షత వహించగా శ్రీ వై ఎస్ ఆర్ ఆంజనేయులు షీల్డులు బహూకరించారు.

కస్తూరిబా వర్ధంతి

ఇక్కడ అలీబహదూర్‌నగర్‌లోకుక్క వారంనాడు కస్తూరిబా మహిళా మండలి ఆధ్వర్యంలో కస్తూరిబావర్ధంతి "మదర్స్ డే"గా పాటించబడింది. ఈ సందర్భంగా జరిగిన సభకు చిత్తూరు జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి కె. ప్రేమం ముఖ్య అతిథిగా విచ్చేశారు.

హిందీ పక్షోత్సవాలు

తిరుపతిలో బ్యాంకు గుర్తుస్తోంది బ్యాంకు ఆఫ్ ఇండియా జోనల్ కార్యాలయం, హైదరాబాద్‌వారు రెండు రోజుల

బుధవారం 1-3-89

హైదరాబాద్

ఉదయం

7-00 ఉదయం ప్రసారాలు: న్యూఢిల్లీ నుంచి రిలే

9-00 పాఠశాల

మధ్యాహ్నం

12-45 యు.జి.సి. కార్యక్రమాలు

1-45 మధ్యాహ్న ప్రసారాలు: న్యూఢిల్లీ నుంచి రిలే

4-00 యు.జి.సి. కార్యక్రమాలు

సాయంత్రం

6-00 శాస్త్రీయ సంగీతం

6-30 బాలల కార్యక్రమంలో 1. 'ఏకలవ్య హరికథ' 2. పల్లెలానందం- పవిత్రానందం, అభినయ నృత్యం

7-00 స్పాన్సర్డ్ సీరియల్ "ప్రేమంటే ఇదే, ఇదే"

7-30 వార్తలు

7-45 ఆరోగ్య కార్యక్రమంలో' వైద్య సలహాలు' పార్ట్ ప్రాబ్లెమ్స్ పార్ట్? -డాక్టర్ శాయిగోపాల్, మాధవరెడ్డి.

8-05 చిత్రహార్

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాచార్

9-00 'ఫౌజీ' హిందీ సీరియల్ 7వ భాగం

9-30 వార్తలు

9-50 సంసద్ సమాచార్

10-00 'గ్రీన్ గోల్డ్' దూరదర్శన్ సార్క్ ఆడియో విజువల్ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రాం

10-30 పార్లమెంట్ వార్తలు

10-40 ఆజ్‌కల్

11-15 వార్తల్లో ముఖ్యాంశాలు

సినిమా వార్తలు

కృష్ణ దర్శకులుగా 'కొడుకుదిద్దినకాపురం' ప్రారంభం!

'ముగ్గురు కొడుకులు' వంటి సెన్సేషనల్ హిట్ అందించిన పద్మాలయా స్టూడియోస్ అందిస్తున్న మరో చిత్రం 'కొడుకు దిద్దిన కాపురం'. నటశేఖర హీరో కృష్ణ దర్శకత్వంలో ఆయనే నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఫిబ్రవరి 25వ తేదీ ఉదయం విజయాగార్డెన్స్‌లో రికార్డింగ్ ప్రారంభించారు.

"ఓం నమః నటరాజ నమః ఓం నమః నట భారతీ నమహో" అంటూ వేటూరి వ్రాసిన గీతాన్ని చిత్ర పాడగా రికార్డు చేశారు ఆ పూట.

ఏప్రిల్, మే, జూన్ మాసాలలో మద్రాసు, ఊటీల్లో షూటింగ్ జరుపుకొనే ఈ చిత్రంలో కృష్ణ, విజయశాంతి హీరో, హీరోయిన్లు కాగా, విడిపోయిన ఆ యిద్దరి తల్లి దండ్రుల కాపురం దిద్దే కొడుకులుగా మహేష్ బాబు ద్విపాత్రాభినయం చేస్తున్నాడు.

ఈ చిత్రంలో కృష్ణగారి పాత్ర అతి ముఖ్యమైన గాడ్ ఫాదర్‌లాంటిది. ఆయనకు నటుడుగానే కాకుండా, దర్శకుడిగా "ముగ్గురు కొడుకులు" తర్వాత బాగా పని తగిలిన చిత్రం ఇది. 'ముగ్గురు శిష్యులు' మాస్ లాంటి అంశాలు కలిపి ఒక చక్కని కథ అందించారు.

ఆగస్టులో విడుదలయ్యే ఈ చిత్రానికి కథ- భీశెట్టి, మాటలు- పరుచూరి బ్రదర్స్, పాటలు- వేటూరి, సంగీతం- రాజ్-కోటి, కెమెరా- పుష్పాల గోపీకృష్ణ, నృత్యాలు- శ్రీను, కళ- భాస్కరరాజు, నిర్వహణ- జి. హనుమంతరావు, జి. ఆదిశేషగిరిరావు, నిర్మాత, స్క్రీన్‌ప్లే, కూర్పు, దర్శకత్వం- కృష్ణ

-కె. ఉమామహేశ్వరరావు.

విశాఖపట్నం సంవత్సరాలుగా విచారణ సాగుతున్న సికింద్రాబాద్ బస్సుదహనం కేసును సోమవారం కొట్టివేసినందున్నందుకు నిర్దోషిగా కోర్టు నిర్ధారించిన ప్రముఖ పత్రికారచయిత శ్రీ చెంద్యాల వరవరరావు, విచారణలోఉన్న లాయర్ చంద్రశేఖర్‌లతో కూడ ఆయన నిందితుడై నందువల్ల ఆయనను మళ్ళీ అరెస్టుచేసి ముషీరాబాద్ జైలుకు తరలించారు.

కుటీర్

మీ చర్మాన్ని కోమలంగా వుంచుతుంది

దీని అతిముఖ్యమైన మూలపదార్థం వేప

ఇది కె.వి.ఐ.సి వారి నుండి ప్రసిద్ధిగన్నవేప వుత్పాదనలలో ప్రప్రథమం

కుటీర్ టాయిలెట్ సబ్బు

అన్ని ఖాదీ భండారములలో లభ్యం

కె.వి.ఐ.సి గ్రామాభివృద్ధికి దోహదం

తమిళనాడు హస్తకళల ప్రదర్శన

తమిళనాడుకి చెందిన హస్తకళలలో పలురకాల వస్తువులు ప్రదర్శనలో వుంటాయి. స్థలం :

ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా),

విశ్వేశ్వరయ్య భవన్, ఖైరతాబాద్, హైదరాబాద్-4.

1-3-89 నుంచి 13-3-89 వరకు (ఆదివారాలతో సహా)

ఉదయం 10 నుంచి రాత్రి 8 వరకు

ప్రదర్శనలో, ఆకర్షణీయమైన ఆభరణాలు, అందమైన చేనేత వస్త్రాలు, రమ్యమైన ఇత్తడి దీపాలు, మనోరంజకమైన తంజావూరు ఆర్ట్‌ప్లేట్‌లు, కంచుతోనూ, కలలతోనూ చేసిన శిల్పాలు, కొయ్య విగ్రహాలు, పేమ ఫర్నిచరు, కాయిర్ సామగ్రి మరెన్నో కళాత్మకమైన వస్తువులు విక్రయించబడతాయి.

ప్రత్యేకమైన 10% తగింపు

Poompuhar

The Tamilnadu Handicrafts Development Corporation Ltd.

(A Government of Tamilnadu undertaking)

DIPR.307/MS.89 TE

బల్బులకి బదులుగా ట్యూబులైట్లను వాడండి. అవి తక్కువ ఖర్చుతో ఎక్కువ కాంతిని ఇస్తాయి.

విద్యుచ్ఛక్తిని ఆదాచేయండి

విద్యుత్తును ఆదాచేయడం, విద్యుత్తును ఉత్పత్తి చేసినట్లే

జారీ చేసినవారు డి డిపార్ట్‌మెంట్ ఆఫ్ పవర్ మినిస్ట్రీ ఆఫ్ ఎనర్జీ, గవర్నమెంటు ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ 110 001

davp 88/435 TEL

Printed and Published for Nageswara Rao Estates Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003, Chief Editor: S. Radhakrishna. Editor . G. Sreeramamurty, (Vijayawada), Phones: Business: 61247, 61248, 75569. Editorial : 75667.